గజపతినగరం మండలంలో
కలెక్టర్ సుడిగాలి పర్యటన

విశాలాంధ్ర-గజపతినగరం: విజయనగరం జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి బుధవారం మండలంలోని గంగచొల్ల పెంట గ్రామంలో జిల్లా పరిషత్ హై స్కూల్లో జరుగుతున్న నాడు నేడు పనులను తనిఖీ చేశారు.వాలంటీర్ సర్వే యాప్ లో నమోదైన డ్రాప్ అవుట్ల నందరిని జాయిన్ చేశారా అని ఎంఈఓ ను ప్రశ్నించారు. పదవ తరగతి క్లాస్ రూమును సందర్శించి పిల్లలతో హిందీ పాఠాన్ని చదివించి అర్థాన్ని చెప్పమన్నారు డ్రాప్ అవుట్ విద్యార్థులకు చెట్లను అందరు కిట్లు అందజేశారు . చదువులో వెనుకబడిన వారికి రెమిడియట్ తరగతులు చెబుతున్నారా అని ప్రశ్నించారు అనంతరం పురిటి పెంట గ్రామంలో నిర్మాణం పూర్తయిన సచివాలయ భవనాన్ని సందర్శించారు చిన్నచిన్న పనులను వేగంగా పూర్తి చేసి ప్రారంభించాలని వెంటనే హ్యాండ్ ఓవర్ చేయాలని ఇంజనీరింగ్ అధికారులకు సూచించారు సచివాలయ ప్రహరీ గోడ లేదని గ్రామస్తులు అడగా ప్రతిపాదనలు పంపాలని ఎంపీడీవోకు సూచించారు ఆర్ బి కే భవనం నిర్మాణం ఎంతవరకు వచ్చిందని ప్రశ్నించగా లింటల్ ఉందని ఎంపీడీవో కిషోర్ కుమార్ చెప్పగా త్వరగా పూర్తి చేయించాలన్నారు అనంతరం తాసిల్దార్ కార్యాలయాన్ని సందర్శించి తాసిల్దార్ అరుణ కుమారి తో మరియు సిబ్బందితో మాట్లాడి రీ సర్వేపై ఆరా తీశారు వీఆర్వో లాగిన్ లో ఉన్నవి వెంటనే తాసిల్దార్ లాగిన్ కు పంపాలని సూచించారు సురక్ష గడపగడపకు జరుగుతున్న తీరుపై ఎంపీడీవో ను ప్రశ్నించారు గడపగడపకు పనులు బిల్లులను వెంటనే అప్లోడ్ చేయాలని సూచించారు ఆగస్టు తొలి వారంలోగా పెయారిటీ భవనాలన్నిటిని పూర్తి చేయాలని సూచించారు ఈ కార్యక్రమంలో ఎంపీడీవో కొవ్వాడ కిషోర్ కుమార్ తాసిల్దార్ మరడాన అరుణ కుమారి ఇతర మండల అధికారులు మరియు వైసీపీ నాయకులు కరణం ఆదినారాయణ మండల సురేష్ తదితరులు పాల్గొన్నారు.

ముంజేరులో దాహం కేకలు

విశాలాంధ్ర-భోగాపురం: ముంజేరు గ్రామంలో దాహం కేకలు వినిపిస్తున్నాయి. తాగడానికి నీళ్లు లేక గ్రామస్తులు విలవిల లాడుతున్నారు. ముంజేరు గ్రామంలో మహిళా మండలి భవనం ప్రక్కన ఉన్న చేతి పంపుల వద్ద నీటిని పట్టుకొని త్రాగేవారమని, రెండు చేతి పంపులు మరమ్మత్తులకు గురై రెండు నెలలు కావస్తున్నా అధికారులు కానీ, నాయకులు గానీ అస్సలు పట్టించుకోవడం లేదని గ్రామస్తులు వాపోతున్నారు. కుళాయిల్లో నీరు రెండు రోజులకు ఒకసారి వస్తుందని, కుటుంబానికి రెండు బిందెలు పట్టుకునేసరికి నీరు అయిపోతుందన్నారు. నీరు లేక స్నానం చేయకుండానే పిల్లల్ని పాఠశాలకు పంపించాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. తాగడానికి, వాడుకోవడానికి నీరు లేక చాలా ఇబ్బంది పడుతున్నామని, చేతిపంపులు మరమ్మతులు చేయమని పంచాయతీ కార్యాలయానికి వెళ్తే బాగు చేయిస్తాం, గాబరా పెడితే పనులు జరగవని అని నిర్లక్ష్యంగా అధికారులు, నాయకులు అంటున్నారని ఆవేదన చెందుతున్నారు. జలజీవన్ మిషన్ ద్వారా కోట్లాది రూపాయలు వెచ్చించి ప్రతి ఇంటికి నీళ్లు అందిస్తామని ప్రభుత్వం చెప్తుంటే దానికి భిన్నంగా త్రాగడానికి గుక్కెడు నీళ్లు అందించలేక పోవడం దారుణమన్నారు. ఇప్పటికైనా అధికారులు, నాయకులు స్పందించి చేతిపంపులు బాగుచేయవలసిందిగా గ్రామస్తులు కోరుతున్నారు. ఈ విషయం ఎంపిడిఓ అప్పలనాయుడు వద్ద ప్రస్తావించగా ఇప్పటివరకు ఈ సమస్య మా వద్దకు రాలేదని వెంటనే చేతిపంపులు బాగుచేయిస్తామని తెలిపారు.

అన్ని వర్గాలకూ సమ ప్రాధాన్యం వైసీపీతోనే సాధ్యం
నగర డిప్యూటీ మేయర్ కోలగట్ల శ్రావణి

విశాలాంధ్ర-విజయనగరం టౌన్: రాష్ట్రంలోని వైఎస్సార్ సీపీ ప్రభుత్వం అన్ని వర్గాలకూ సమ ప్రాధాన్యమిస్తూ.. సంక్షేమ పాలన సాగిస్తోందని నగర డిప్యూటీ మేయర్ కోలగట్ల శ్రావణి అన్నారు. ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి అమలు చేస్తున్న పథకాలను ఇతర రాష్ట్రాలు సైతం ఆచరణలో పెడుతున్నాయని గుర్తు చేశారు. సచివాలయ వ్యవస్థ దేశానికే ఆదర్శమన్నారు. బుధవారం 24వ డివిజన్ పరిధిలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు, స్థానిక ప్రజా ప్రతినిధులతో కలిసి ప్రతి ఇంటికీ వెళ్లి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను వివరించారు. స్థానిక సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ డివిజన్ పరిధిలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం పేరిట తాము ప్రజల్లోకి వెళ్లిన సమయంలో కొన్ని సమస్యలను గుర్తించామని.. వెను వెంటనే వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ప్రస్తుతం జరుగుతున్న శంకుస్థాపన మహోత్సవాల్లో భాగంగా నగరంలో అసంపూర్తిగా ఉన్న రహదారులు, కాలువలు, ఇతర పనులను పూర్తి చేస్తున్నామని వివరించారు. స్థానిక శాసనసభ్యులు కోలగట్ల వీరభద్ర స్వామి ప్రత్యేక చొరవతో నియోజకవర్గం అన్ని విధాలా శరవేగంగా అభివృద్ధి చెందుతోందని తెలిపారు. మరోమారు ప్రజలంతా ఆయనకు సంపూర్ణ మద్దతు పలకాలని కోరారు. కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ పిల్లా రాధా భవాని, డివిజన్ ఇన్చార్జి క్రాంతి కుమార్, నాయకులు పాండురంగారావు, లీలా మహేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

ఎంపీపీ నిధులతో వాటర్ ట్యాంక్ ఏర్పాటు

విశాలాంధ్ర- పూసపాటి రేగ: మండలంలోని పతివాడ పంచాయతీ లో ఎంపీపీ నిధులతో గ్రామ ప్రజలకు రెండు వాటర్ ట్యాంకుల్ని నిర్మించి కుళాయిలను ప్రజలకు అందుబాటులోకి తెచ్చారు 5 లక్షల రూపాయలు ఎంపీపీ గ్రాంట్ నుంచి వినియోగించి పతివాడ గ్రామంలో ఎత్తుగా ఉన్న వీధులకు ట్యాంక్ నీరు వెళ్లకపోవడంతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారని మంచినీటి సమస్య తీర్చాలని సదుద్దేశంతో ఈ ట్యాంకులను నిర్మించారు వీటిని బుధవారం నాడు గ్రామ ఎంపీటీసీ పతివాడ అప్పలనాయుడు చేతుల మీదుగా ప్రారంభోత్సవం చేశారు ఈ కార్యక్రమంలో పతివాడ అప్పలనాయుడు తో పాటు వైస్ ఎంపీపీ చంటి రాజు మండల వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

28న మండల సర్వసభ్య సమావేశం
ఎంపిడిఓ పట్నాయక్

విశాలాంధ్ర-వేపాడ: ఈనెల 28వ తేదీన వేపాడ మండల సర్వసభ్య సమావేశం నిర్వహిస్తున్నట్టు మండల పరిషత్ అభివృద్ధి అధికారి సాయి కూర్మనాద్ పట్నాయక్ ఒక ప్రకటనలో తెలిపారు. మండల పరిషత్ అధ్యక్షులు దొగ్గ సత్యవంతుడు (సతీష్) ఆధ్యక్షతన నిర్వహించే ఈ కార్యక్రమానికి మండలంలో గల అన్ని శాఖల అధికారులు పూర్తి సమాచారంతో హాజరుకావాలని అలాగే 29 గ్రామ పంచాయతీల సర్పంచులతో పాటు ఎంపీటీసీలు జెడ్పీటీసీ వివిధ హెూదాలో ఉన్న కార్పొరేషన్ చైర్మన్లు హాజరుకావాలని ఆయన కోరారు.

కృష్ణ మాస్టారు కుటుంబ సభ్యులను పరామర్శించిన జెడ్పీ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు

విశాలాంధ్ర-తెర్లాం: తెర్లాం మండలం ఉద్దవోలు గ్రామంలో బుదవారం స్వర్గీయ ఎగిరెడ్డి కృష్ణ మాస్టారు 11వ రోజు పెద్దకర్మ కార్యక్రమం సందర్భంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన స్మారక సభలో పాల్గొన్న జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు (చిన్న శ్రీను), బొబ్బిలి శాసనసభ్యులు సంబంగి వెంకట చిన్న అప్పలనాయుడు . కృష్ణ మాస్టారు చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి అన్ని విధాలుగా అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా చిన్న శ్రీను మాట్లాడుతూ కృష్ణ మాస్టారు తనకు కొన్నేళ్లుగా పరిచయమని అలాంటి మంచి వ్యక్తి మరణించడం చాలా బాధాకరమని తెలిపారు. అంత కిరాతకంగా హతమార్చిన నిందితులకు కఠినంగా శిక్ష పడేలా చర్యలు చేపడతామని,కుటుంబ సభ్యులకు అన్ని విధాలుగా అండగా ఉంటామని కృష్ణ మాస్టారు ఆశయాలకు అనుగుణంగా గ్రామ అభివృద్ధిలో సహకరిస్తామని భరోసా ఇచ్చారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ తన ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర తూర్పు కాపు కార్పొరేషన్ చైర్మన్ మావిడి శ్రీకాంత్ గారు, మాజీ డిసిఎంఎస్ చైర్మన్ ఎస్ వి రమణరాజు (పెద్దబాబు), మాజీ ఎమ్మెల్సీ శ్రీనివాస నాయుడు, మండల ఎంపీపీ, జడ్పిటిసి, వైస్ ఎంపీపీ, వైసీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

శ్మశానం ఏర్పాటులో ఏదీ శ్రద్ధ..?
పట్టించుకోని పెద్దలు.. మరిచిపోయిన ప్రజలు

విశాలాంధ్ర-జామి: మండల కేంద్రం.. దాదాపు 12వేలకుపైగా జనాభా.. ఎవరు మరణించినా తీసుకువెళ్ళే శ్మశానం మాత్రం ప్రస్తుతం కనుమరుగయింది. అసలే అంతంత మాత్రంగా ఉన్న శ్మశానం కాస్తా విశాఖ-రాయపూర్ జాతీయ రహదారి పుణ్యమాని పూర్తిగా కనుమరుగయింది. ఇప్పుడు మృతదేహాలను కాల్చేందుకు శ్మశానం లేకుండా పోయింది. దీనిపై మొదట్లో కొందరు పెద్దలు నానా హంగామా చేసినా అనంతరం మిన్నకున్నారు. ప్రస్తుతం జాతీయ రహదారి నిర్మాణదారులు తగిన స్థలాన్ని చూపిస్తే అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చినా అందుకు తగిన స్థలాన్ని చూపించలేకపోతున్నారు. స్థానిక తహశీల్దార్ కొంత చొరవ తీసుకుని జాతీయరహదారి పక్కనే ఉనన్న ఉన్న ఓక్వారీ గోతిని చూపించి రాళ్ళను కూడా సరిహద్దులుగా పాతడం జరిగింది. కానీ అధికారికంగా ఈస్థలాన్ని శ్మశానంగా నమోదు చేస్తేనే అభివృద్ధి పనులు చేపడతామని హైవే అధికారులు తెలిపారు. దీంతో ఇదికాస్తా పెండింగ్‌లో పడిపోయింది. ప్రతీ చిన్న విషయానికి ఆరోపణలు చేసే ప్రజలు శ్మశానం విషయంలో మాత్రం మాట పెదవి దాటకపోవడం విశేషం. ఇప్పటికైనా అందరూ ఐక్యంగా శ్మశానంకోసం పోరాడకపోతే భవిష్యత్‌లో ప్రజలు చివరిమజిలీకి తీవ్ర ఇబ్బందులు పడే అవకాశాలు ఉన్నాయి.

భారీవర్షాలపై అప్రమత్తం : కలెక్టర్ నాగలక్ష్మి
పర్యవేక్షణకు కంట్రోల్ రూం
కంట్రోల్ రూం నెంబరు 08922236947

విశాలాంధ్ర-విజయనగరం: జిల్లాలో గత రెండు మూడు రోజులుగా భారీ వర్షాలు కురుస్తున్న దృష్ట్యా యంత్రాంగాన్ని అప్రమత్తం చేసినట్టు జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి ఎస్ తెలిపారు. వర్షాల కారణంగా ఏదైనా ప్రమాదాలు సంభవించినా, అత్యవసర సహాయం అందించాల్సి వచ్చినా సహాయ చర్యలు చేపట్టేందుకు జిల్లా కలెక్టర్ కార్యాలయం, మండల కేంద్రాల్లో కంట్రోల్ రూంలు ఏర్పాటు చేశామన్నారు. వర్షాల వల్ల ఎవరికైనా సహాయం అవసరమైతే కలెక్టర్ కార్యాలయం లోని కంట్రోల్ రూం నెంబరు 08922-236947 కు ఫోన్ చేయవచ్చని తెలిపారు. వర్షాల కారణంగా చెరువులు గండిపడటం, రోడ్లు తెగిపోవడం వంటి ఘటనలపై సమాచారాన్ని కూడా కంట్రోల్ రూంకు తెలియజేయవచ్చని పేర్కొన్నారు. జిల్లాలోని అన్ని తహశీల్దార్ కార్యాలయాల్లోనూ కంట్రోల్‌రూంలు తెరిచామని తెలిపారు.

ర్యాగింగ్ నిర్మూలన, విద్యార్థులపై డ్రగ్స్ ప్రభావం అంశాలపై
ఎంవీజీఆర్ ఎన్ఎస్ఎస్ యూనిట్ అవగాహన

విశాలాంధ్ర-డెంకాడ: ఎంవిజీ ఆర్ ఎన్ఎస్ఎస్ యూనిట్ ర్యాగింగ్ నిర్మూలన విద్యార్థు లపై డ్రగ్స్ ప్రభావం అంశాలపైనా అవగాహన కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. ఎం.వి.జీ.ఆర్ ఎన్.ఎస్.ఎస్ యూనిట్, జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ, విజయనగరం, స్పెషల్ ఎన్ఫోర్స్‌మెంట్ బ్యూరో, ఆంధ్రప్రదేశ్‌తో కలిసి ఇంజనీరింగ్ విద్యార్థులపై ర్యాగింగ్ నిర్మూలన మరియు డ్రగ్స్‌ప్రభావంపై కళాశాల క్యాంపస్‌లో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కె నాగమణి, జిల్లా న్యాయ సేవా ప్రాధికార సంస్థ సీనియర్ సివిల్ జడ్జి & సెక్రటరీ బీ రఘురాం వేలూరి, అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్, ప్రిన్సిపల్ జిల్లా జడ్జి కోర్టు, విజయనగరం కరుణలత, ఎస్ఐ, ఎస్ఇడి, విజెడ్ఎంబీ మహేష్, ఎస్ఐ, యు.రవిశంకర్, న్యాయవాది పాల్గొన్నారు. ముఖ్యఅతిథి కె.నాగమణి క్యాంపస్‌లో ర్యాగింగ్, డ్రగ్స్‌కు పాల్పడకుండా ఉన్న ఎంవిజిఆర్‌ను అభినందించారు. విద్యార్థులు పెద్ద కలలు కనాలని, వాటిని చేరుకోవడానికి ప్రయత్నించాలని ఆమె సూచించారు. భవిష్యత్తు మీ ప్రవర్తన, నిర్ణయాలపై ఆధారపడి ఉంటుందని చెప్పారు. ర్యాగింగ్ అనేది మీ శక్తిని చూపించడానికి మాత్రమేనని, ర్యాగింగ్ వల్ల విద్యార్థులు భయపడుతున్నారని, క్యాంపస్‌లో సీనియర్లు మరియు జూనియర్లందరూ ఆరోగ్యకరమైన సంబంధాన్ని కలిగి ఉండాలని ఆమె సూచించారు. ఎం.వి.జి.ఆర్ డైరెక్టర్ ప్రొఫెసర్ పి. సీతారామరాజు ప్రసంగిస్తూ సమాజంలో డ్రగ్స్ ప్రభావం ప్రతిచోటా సర్వసాధారణమైపోయిందని అన్నారు. ఇటువంటి ప్రవర్తనను ఆపడానికి పౌరులు బాధ్యతగా భావించాలని సూచించారు. ఈ కార్యక్రమానికి ఎం.వీ.జీ.ఆర్ ఎన్.ఎస్.ఎస్ పీఓ ఎన్ షణ్ముఖరావు, ఎంవీజీఆర్ సిబ్బంది, ఎన్.ఎస్.ఎస్ వాలంటీర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

కార్మిక ఉద్యోగ రైతు వ్యతిరేక విధానాలపై ఐక్యపోరాటాలకు సిద్ధంకండి
సిపిఐ పట్టణ కార్యదర్శి మునకాల శ్రీనివాస్

విశాలాంధ్ర-బొబ్బిలి : దేశంలో మతోన్మాదాన్ని రెచ్చగొట్టే యుసిసి బిల్లును రద్దు చేయాలని వామపక్ష, ప్రజా సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. యుసిసి బిల్లుకు వ్యతిరేకంగా పట్టణంలోని ఎన్టీఆర్ విగ్రహం వద్ద వామపక్షాలు, ప్రజా సంఘాలు అధ్వర్యంలో నిరసన తెలిపారు. ఈసందర్భంగా సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు వి.శంకరరావు మాట్లాడుతూ దేశంలో మతోన్మాదాన్ని రెచ్చగొట్టి రాజకీయ లబ్ది పొందేందుకు బీజేపీ, ఆర్.ఎస్.ఎస్ యుసిసి బిల్లు తీసుకువస్తున్నట్లు చెప్పారు. లౌకిక భారతదేశంలో విభిన్న మతాలు, జాతులు ఉన్నారని, లౌకిక హక్కులకు భంగం కలిగేలా యుసిసి బిల్లు తేవడం అన్యాయమన్నారు. బీజేపీ విధానాలతో దేశంలో ఆర్థిక అసమానతలను పెరుగుతున్నాయని, ఆర్థిక అసమానతలు తొలగించకుండా యుసిసి బిల్లు తీసుకు రావడం దుర్మార్గమన్నారు. అన్ని మతాల, జాతుల ఆచారాలను గౌరవించాలని కోరారు. దేశంలో పేదలకు ఉచిత విద్య, వైద్యం అందించాలని, గూడు,కూడు సౌఖ్యం కల్పించాలని డిమాండ్ చేశారు. ముస్లిం మైనారిటీ సంఘం నాయలులు జాఫర్, క్రిస్టియన్ మైనారిటీ నాయకులు జయరాజ్ మాట్లాడుతూ సివిల్ కోడ్ అమలుచేసి దేశ లౌకికవాదానికి తూట్లు పొడవడానికి ప్రయత్నం చేస్తున్నారన్నారు. విభిన్న జాతులు, మతాలు నివసిస్తున్న భారతదేశాన్ని హిందు దేశంగా మార్చివేసేందుకు బీజేపీ, ఆర్.ఎస్.ఎస్ పనిచేస్తున్నాయన్నారు. సీపీఐ పట్టణ కార్యదర్శి ఎం.శ్రీనివాస్ మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్యం కోసం కులమతాలకు అతీతంగా పోరాటం చేసి స్వాతంత్ర్యం సాధిస్తే నేడు కుల,మత విభేదాలను రెచ్చగొట్టి ప్రజలను బీజేపీ ప్రభుత్వం విభజిస్తుందని చెప్పారు. రాజకీయ లబ్ది కోసమే సివిల్ కోడ్ తీసుకు రావాలని మోడీ ప్రభుత్వం పని చేస్తుందన్నారు. రైతు సంఘం జిల్లా అధ్యక్షులు ఎస్.గోపాలం మాట్లాడుతూ ఎన్నికల హామీలను అమలు చేయకుండా యుసిసి బిల్లు తీసుకురావడం అన్యాయమన్నారు. హామీలను అమలు చేయాలని, యుసిసి బిల్లును వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. విభిన్న జాతులు, సంస్కృతి సంప్రదాయాలు ఉన్న దేశంలో యుసిసి బిల్లు దుర్మార్గమన్నారు. ప్రగతిశీల కార్మిక సమాఖ్య జిల్లా అధ్యక్షుడు టమాటాలు అప్పలనాయుడు మాట్లాడుతూ నోట్లు రద్దు, జిఎస్టీతో దేశ ఆర్థిక వ్యవస్థను నాశనం చేసిన ఘనత మోడీకే దక్కు తుందన్నారు. పరిశ్రమలు మూతపడి కార్మికులు రోడ్డున పడుతున్న పట్టించు కోకపోవడం అన్యాయమన్నారు. కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు వాసు, రవికుమార్, తదితరులు పాల్గొన్నారు.

మోడీ దుష్పరిపాలన నుండి రైతులను, శ్రామికులను కాపాడాలి
30న రాష్ట్ర సదస్సును జయప్రదం చేయండి
సంయుక్త కిసాన్ మోర్చా విజ్ఞప్తి

విశాలాంధ్ర-బెలగాం: ఆంధ్రప్రదేశ్ రైతు సంఘాల సమన్వయ సమితి (సంయుక్త కిసాన్ మోర్చా) సమావేశాన్ని బుధవారం స్థానిక ఎన్జీఓ హెూంలో ఆర్సిఎస్ జిల్లా సహాయ కార్యదర్శి పి. శ్రీను నాయుడు, రైతు సంఘం జిల్లా కార్యదర్శి రెడ్డి లక్ష్మి నాయుడు, ఎఐకెఎంఎస్ జిల్లా కార్యదర్శి పి. రమణి, రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి ఈవి నాయుడు అధ్యక్షతన నిర్వహించారు. సమావేశంలో సమన్వయ సమితి రాష్ట్ర నాయకులు మర్రాపు సూర్యనారాయణ మాట్లాడుతూ భారత వ్యవసాయానికి రైతాంగానికి తీవ్రమైన హాని కలిగించే మూడు నల్ల వ్యవసాయ చట్టాలను విద్యుత్ సంస్కరణ బిల్లు 2020ని రద్దు చేయాలని పంటలన్నింటికీ డాక్టర్ స్వామినాథన్ కమిషన్ సిఫార్సు చేసిన విధంగా సమగ్ర పంట ఉత్పత్తి వ్యయానికి 50 శాతం కలిపి చట్టబద్ధ కనీస మద్దతు ధర నిర్ణయించాలని రైతులకు ఒక్క పర్యాయం పంట రుణాలు మాఫీ చేయాలని డిమాండ్లతో అనేక ఒడిదుడికలను ఎదుర్కొంటూ దేశవ్యాప్తంగా 500 పైగా రైతు సంఘాలతో ఏర్పడ్డ సంయుక్త కిసాన్ మోర్చా నేతృత్వంలో సంవత్సరం పైగా పోరాటం కొనసాగించినా లెక్కచేయని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, ఉత్తర ప్రదేశ్ శాసనసభ ఎన్నికలకు కొద్ది రోజుల ముందు క్షమాపణ చెప్పి రైతుల డిమాండ్లను సానుకూలంగా పరిశీలిస్తానని రైతులతో చర్చించిన తర్వాతే పార్లమెంట్లో ప్రవేశపెడతామని లిఖితపూర్వక హామీ ఇచ్చినప్పటికీ నేటికీ అమలు చేయకపోవడంతో రెండో దశ ఉద్యమానికి శ్రీకారం చుడుతూ దేశవ్యాప్తంగా వివిధ రూపాల్లో ఆయా రాష్ట్రాల్లో జరుగుతున్న కార్యక్రమంలో భాగంగా ఈనెల 30వ తేదీన విజయవాడలో పివి సిద్ధార్థ కళాశాల ఆడిటోరియంలో కర్షక - కార్మిక రాష్ట్ర సదస్సు జరుగుతుందని ఈ సదస్సులో భవిష్యత్తు కార్యాచరణ రూపొందించుకోవడం జరుగుతుందని కావున జిల్లా నుంచి రైతులు కార్మికులు పెద్ద ఎత్తున హాజరుకావాలని పిలుపునిచ్చారు. సమావేశంలో దంతల్లూరి వర, బుడితి అప్పలనాయుడు, బొత్స నరసింగరావు, పి. భాస్కరరావు తదితరులు మాట్లాడారు. సంయుక్త కిసాన్ మోర్చా జిల్లా కమిటీని సదస్సులో ఎంపిక చేశారు. పార్వతీపురం మన్యం జిల్లా కన్వీనర్ గా బంటు దాసు, సమన్వయ సమితి సభ్యులుగా డి. వర్మ, బుడితి అప్పలనాయుడు, బొత్స నర్సింగరావు, కృష్ణ తదితరులతో వివిధ సంఘాలకు చెందిన నాయకులతో సమన్వయ సమితిని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో వివిధ సంఘాలకు చెందిన నాయకులు, సుంకి గ్రామ సర్పంచ్ రవీంద్ర, వెలమల సత్యనారాయణ, మోనంగి భాస్కరరావు, ఎస్. విశ్వేశ్వరరావు, ముత్యాలు, పి. సంగం, వావిలపల్లి రమణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

వంతెన నిర్మాణమెప్పుడు...దశాబ్దాల అవసరం తీరేదెప్పుడు?
వట్టిగెడ్డ పై కర్రల వంతెన పరిశీలించిన వీరేష్ దేవ్



విశాలాంధ్ర-కురుపాం: మండలంలోని గొటివాడ పంచాయతీ బోరి ,బండి గూడ గ్రామాలకు వెళ్ళేందుకు అవసరమైన వంతెన ,దశాబ్దాల సమస్య ఇంకెప్పుడు నిర్మిస్తారని తెలుగు దేశం పార్టీ నాయకులు వైరిచర్ల వీరేష్ దేవ్ అన్నారు. బుధవారం క్షేత్ర స్థాయిలో పరిశీలించి ఆయా గ్రామాల్లో ప్రజలు ను అడిగి సమస్యలు తెలుసుకున్నారు. అత్యవసర పరిస్థితుల్లో వారు డోలీలతో తీసుకుని రావటం, కొన్ని సందర్భాలలో వట్టి గెడ్డ దాటే సమయంలో ప్రమాదాలు జరిగిన తీరు గ్రామస్థులు తెలిపారు. గతంలో ఉపముఖ్య మంత్రి హోదాలో ఎమ్మెల్యే పుష్పశ్రీవాణి నిధులు మంజూరుచేసినప్పటికీ పనులు ప్రారంభం కాక నిధులు మృగ్యమై పోయాయని వారంతా ఆవేదన వ్యక్తంచేశారు. అనంతరం ఆయన జియ్యమ్మవలస మండలం పందులు వాని వలస గ్రామాన్ని సందర్శించి రైతులు సమస్యలు అడిగి తెలుసుకున్నారు. రావాడ ఒట్టి గెడ్డ కాలువ లో పేరు కు పోయిన గడ్డి ని పరిశీలించారు. రైతులకు పుష్కలంగా నీరు అందాలంటే పూడిక తీయాలని సూచించారు.

తామరకండి-బక్కుపేట గ్రామాలమధ్య రహదారి నిర్మాణానికి ఎమ్మెల్యే శంకుస్థాపన

విశాలాంధ్ర-సీతానగరం: రెండు గ్రామాల మూడు దశాబ్దాల చిరకాల స్వప్నం బిటి రహదారి నిర్మాణానికి బుదవారం ఎమ్మెల్యే జోగారావు శంఖుస్థాపన చేశారు. రెండు గ్రామాలను అనుసంధానం చేస్తూ పక్కా బీటీ రహదారిని నిర్మించడం జరుగుతుందని ఆనాడు ఇచ్చిన మాట ప్రకారం 2.65 కిలోమీటర్ల మేర రహదారి నిర్మాణం కొరకు జిజీఎంపి 20 లక్షల రూపాయలు నిధులతో మొదటి విడతగా 600 మీటర్ల బిటి రహదారి నిర్మాణం పూర్తి చేసేందుకు ఎమ్మెల్యే అలజంగి జోగారావు చేతుల మీదుగా మండల, గ్రామ ప్రజా ప్రతినిదులు, నాయకుల సమక్షంలో శంకుస్థాపన చేశారు. త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈకార్యక్రమంలో ఎమ్మెల్యేతో పాటు జడ్పిటిసి మామిడి బాబ్జి, పార్టీ అధ్యక్షులు బొంగు చిట్టి రాజు, మండల సీనియర్ నాయకులు పోల ఈశ్వర నారాయణ, మర్రాపు ధనుంజయ, తెంటు వెంకట అప్పలనాయుడు, స్థానిక ఎంపీటీసీ సభ్యులు ఏగిరెడ్డి గౌరీశ్వరి, పిఎసిఎస్ చైర్మన్ మూడడ్లమన్మధరావు, నాయకులు ఏగిరెడ్డి శ్రీనివాసరావు, ఎగిరెడ్డి స్వామి నాయుడు, మూడడ్ల శంకరరావు, బి అప్పారావు, వీవిధి గ్రామాల సర్పంచులు గొట్టాపు అప్పారావు, నారాయణరావు, కురమన శ్రీనివాసరావు, రెడ్డి అప్పల నాయుడు, చింతాడ కృష్ణ, అధికారులు, కార్యకర్తలు, సచివాలయం ఉద్యోగులు, స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

విజయవాడలో ఆర్ట్ ఉత్పత్తులను పరిశీలించిన రాష్ట్ర గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్

విశాలాంధ్ర-సీతంపేట: ఆర్ట్ సంస్థ, ఆదివాసి మహిళా రైతు ఉత్పత్తిదారుల కంపెనీ వారు ఏర్పాటు చేసిన అటవీ ఉత్పత్తులను రాష్ట్ర గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ సందర్శించారు. విజయవాడలో నాబార్డ్ ఫౌండేషన్ డే సందర్భంగా ఏర్పాటు చేసిన స్టాళ్లను సందర్శించి, ఆదివాసి ఉత్పత్తిలో పసుపు, చిరుధాన్యాల విలువ ఆధారిత వస్తువులు, బిస్కెట్లు, పౌడర్లు, పైనాపిల్, జాము జూసు, చింతపండు, తేనె మొదలైన వస్తువులు సందర్శించి వాటి ప్రాముఖ్యతను ఆర్ట్స్ డైరెక్టర్ నూక సన్యాసిరావు వివరించారు. కార్యక్రమంలో మన్యం సహజ రైతు ఉత్పత్తిదారుల కంపెనీకి రాష్ట్రస్థాయిలో ఉత్తమ అవార్డును చిరంజీవి చౌదరి, ప్రిన్సిపల్ సెక్రెటరీ మార్కెటింగ్ శాఖ ఆంధ్రప్రదేశ్ మరియు గోపాల్ చీఫ్ జనరల్ మేనేజర్ నాబార్డ్ వారి చేతుల మీదుగా మన్యం సహజ సీఈవో బి శంకర్రావు అందుకున్నారు అదేవిధంగా ఈ కార్యక్రమంలో ఆదివాసి మహిళ సహజ రైతు ఉత్పద్దాల కంపెని సీఈఓ. కే గౌతమి పాల్గొన్నారు.

సచివాలయ వ్యవస్థను సద్వినియోపరచుకోండి

విశాలాంధ్ర-సీతంపేట: మండలంలో సుమారు రూ40 లక్షల అంచనా విలువతో నిర్మించిన సీతంపేట 2 గ్రామ సచివాలయం ను పాలకొండ శాసనసభ్యులు విశ్వాసరాయి కళావతి బుధవారం ప్రారంభించారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి సచివాలయం, వాలంటీర్ వ్యవస్థలను ఏర్పాటు చేసి అనేకమందికి ఉపాధి కల్పించారన్నారు. గతంలో మాదిరి ప్రజలు ఎవరు అధికారులు, నాయకులు చుట్టూ తిరగకుండా ఈ వ్యవస్థల వల్లే నేడు ప్రభుత్వ అందిస్తున్న సంక్షేమ పథకాలు నేరుగా లబ్ధిదారుల ఇంటికి చేరుతున్నాయని తెలిపారు.ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు ప్రజలు సత్వరమే అందుకోవడానికి సచివాలయాలు ఉపయోగ పడతాయన్నారు. ప్రజా పరిపాలనలో సమూ లమైన మార్పులు తీసుకొచ్చి గ్రామ స్వరాజ్యం దిశగా పయని స్తున్నట్లు తెలిపారు.ప్రతి గ్రామం సర్వతోముఖాభివృద్ధి చెందాలని జగన్మోహన్ రెడ్డి ఇవన్నీ చేస్తున్నారని అన్నారు..ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే తో పాటుగా సీతంపేట మండల ఎంపీపీ బిడ్డక ఆదినారాయణ, పాలకొండ ఏఎంసీ చైర్మన్ హిమరక.మోహన్ రావు, జడ్పిటిసి ప్రతినిధి సవర.రాము, వైస్ ఎంపీపీ కుండంగి. సరస్వతి, వైస్ ఎంపీపీ ప్రతినిధి మూటక రామారావు, స్థానిక సర్పంచ్ ఆరిక.కళావతి,వైస్ సర్పంచ్ ప్రకాష్,మండల పార్టీ కన్వీనర్ సుమిత్ర రావు, సచివాలయం సిబ్బంది, పంచాయతీ రాజ్ అధికారులు, ఎంపిడిఓ, మండల సర్పంచులు,ఎంపీటీసీలు, వైసీపి పార్టీ నాయకులు, కార్యకర్తలు, నూతనంగా ఎన్నుకోబడిన వివిధ పంచాయతీల కన్వీనర్లు పార్టీ అభిమానులు పాల్గొన్నారు.

టిడ్కో హౌసింగ్ ప్రాజెక్ట్ పై సమీక్ష

విశాలాంధ్ర-సాలూరు రూరల్: అంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి ,రాష్ట్ర గిరిజన శాఖామంత్రి పీడిక రాజన్న దొర, ఏ.పి. టిడ్కో చైర్మన్ జమ్మాన ప్రసన్న కుమార్ సాలూరులో నిర్మాణంలో ఉన్నటువంటి టిడ్కో గృహ సముదాయాల నిర్మాణ ప్రగతిపై బుధవారం తనిఖీ చేశారు. ఆగష్టు 2023 నాటికి 31వేలు టిడ్కో గృహాలను లబ్ధిదారులకు అందించాలని ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి నిర్దేశించిన లక్ష్యాన్ని పూర్తి చెయ్యాలనే దిశగా సాలూరు లో ఏ.పి. టిడ్కో గృహ సముదాయాలలో జరుగుతున్న నిర్మాణ పనులను ఇంజి నీరింగ్ అధికారులు, మునిసిపల్ కమిషనర్‌తో కలిసి పరిశీలించారు. సాలూరు పురపాలక సంఘం పరిధిలో 1048 గృహాలు ప్రారంభోత్సవంనకు అందించే దిశగా చురుగ్గా జరుగుతున్న పనులను పరిశీలించారు. గుమడాంవద్ద నిర్మాణం జరుగుతున్నటువంటి 1280 టిడ్కో ఇళ్లకు సంబందించి (హౌసింగ్ అండ్ ఇన్ఫ్రాస్ట్రక్చర్) యొక్క పనుల పురోగతిని సంభందిత ఇంజనీరింగ్ అధికారులు మరియు కాంట్రాక్టింగ్ ఏజెన్సీ (వి.ఎస్.సి అండ్ శింఘన్) సిబ్బందితో కలిసి పర్యటించారు.తదుపరి వారితో సంయుక్తంగా చర్చించడంతో పాటుగా ప్రభుత్వ ఆదేశాల మేరకు ఆగష్టు నెలలో ఇళ్ళ నిర్మాణాలను పూర్తి స్థాయిలో లబ్ధిదారులకు అందజేసేందుకు సమిష్టిగా కృషిచేయాలని అధికారులకు, ఏజెన్సీకి ఆదేశించడం జరిగింది. ఇప్పటికే రాష్ట్రంలో 72 వేలగృహాలు అందించడం జరి గిందని తదుపరి వచ్చే ఆగస్ట్, అక్టోబర్ నెలలలో ప్రభుత్వం నిర్దేశించిన ఒక లక్షా యాభై వేల ఇళ్లను లబ్దిదారులకు అందించే కార్యక్రమములో భాగముగా చేయవలసిన హౌసింగ్ మురుగు నీటి శుద్ధి (ఎస్ టి పి) ఇన్ఫ్రాస్ట్రక్చర్ (రోడ్లు మంచినీటి డ్రైనేజీ ఎలక్ట్రికల్) అన్ని పనులు పూర్తి చేసి అన్ని సదుపాయాలతో ఇళ్లను లబ్ధిదారులుకు అందించాలని అధికారులుకు ఆదేశిం చారు.ఈ కార్యక్రమంలో టిడ్కో సూపరింటెండింగ్ ఇంజనీర్ నరసింహమూర్తి, మునిసిపల్ కమిషనర్ హనుమంతు శంకర రావు, ఎక్జిక్యూటివ్ ఇంజనీర్ జ్యోతి, డిప్యూటీ ఎక్జిక్యూటివ్ ఇంజనీర్ బాలకృష్ణ రెడ్డి, శశిధర్, సి.ఎల్.టి.సి, కాంట్రాక్టింగ్ ఏజెన్సీ పాల్గొన్నారు.

రైతులకు రావలసిన ధాన్యం రవాణా చార్జీల అవినీతిపై విజిలెన్స్ వారితో విచారణ జరిపించాలి
ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం



విశాలాంధ్ర-పాలకొండ: 2022-23 ఖరీఫ్ సీజన్లో ధాన్యం రవాణా చార్జీల అంశంపై ప్రభుత్వ విధానం మేరకు వాహనం సమకూర్చుకున్న రైతుకు రవాణా చార్జీ రైతు ఎకౌంట్లో జమ వేయవలసి ఉందని, డేటా ఎంట్రీ ఆపరేటర్స్ ట్రక్ షీట్ జనరేట్ చేసే సమయంలో ధాన్యం రవాణా చేయువారు అనే దగ్గర ఇతరులు అని నమోదు చేసి డేటా ఎంట్రీ ఆపరేటర్స్ తమ యొక్క బ్యాంక్ అకౌంట్ ను జత చేసి రైతుకు రావలసిన రవాణా చార్జీలను వాళ్ళ అకౌంటుకు మళ్ళించారని దీనిపై విజిలెన్స్ అధికారులతో విచారణ జరిపించి దోషులపై కఠిన చర్యలు తీసుకోవాలని రైతులకు న్యాయం చేయాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం పార్వతీపురం మన్యం జిల్లా సమితి కార్యదర్శి బుడితి అప్పలనాయుడు డిమాండ్ చేశారు. ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ పార్వతీపురం మన్యం జిల్లాలో ధాన్యం రవాణా చార్జీలు కింద సుమారు పది కోట్లు రూపాయలను ప్రభుత్వం రెండు విడతలుగా విడుదల చేయగా రైతుల అకౌంట్లో జమ కావలసి ఉన్నప్పటికీ డేటా ఎంట్రీ ఆపరేటర్స్ ఇచ్చిన అకౌంట్లో మాత్రమే డబ్బులు జమ అయ్యాయని, ఈ విషయం చాలామంది రైతులకు ఇంకా తెలియదన్నారు. కొంతమంది తెలుసుకున్న రైతులు ఆపరేటర్స్‌ను డబ్బులు అడుగగా వారు మాకు తెలియదని తప్పించుకుంటున్నారని దీనిపై ఆవేదన చెందుతున్నారని అన్నారు. ఇదే విషయాన్ని ఈనెల 21న జరిగిన విలేకరుల సమావేశంలో తెలపగా పాలకొండ సాక్షి రిపోర్టర్ మేము ఇచ్చిన సమాచారాన్ని తప్పుదారి పట్టించి మిల్లర్లు కొంత మంది అధికారులు కుమ్మక్కై పక్కదారి పట్టించి స్వాహా చేశారని తప్పుడు వార్త రాయటాన్ని సంఘం ఖండిస్తుందన్నారు. ధాన్యం సేకరణ సమయంలో రాత్రింబవళ్లు ఎంతో కష్టపడి రైతు పక్షాన క్షేత్ర స్థాయి నుంచి పై స్థాయి వరకు అధికారులు శక్తి వంచన లేకుండా కష్టపడి ధాన్యం రవాణాలో వాహనాలు సమకూర్చటం మరియు చిన్న చిన్న ఆటంకాలను అదిగమించడానికి ఎప్పటికప్పుడు కలుగజేసుకొని సమస్యను పరిష్కరించి రైతుకు అండగా అధికారులు ఉన్నారని ఆయన అన్నారు. కలెక్టర్ నిశాంత్ కుమార్, అప్పటి జేసీ ఆనంద్, పాలకొండ సబ్ కలెక్టర్‌తోపాటు సివిల్ సప్లై డిఎం, వ్యవసాయ శాఖ అధికారులతో కలసి ఎంతో కృషి చేశారని అప్పలనాయుడు గుర్తు చేశారు. విలేకరుల సమావేశంలో సంఘం జిల్లా గౌరవ అధ్యక్షులు గురుబిల్లి అప్పలనాయుడు, సహాయ కార్యదర్శి వావిలపల్లి రమణమూర్తి కౌలు రైతుల సంఘం జిల్లా అధ్యక్షులు కిమిడి రామ్మూర్తి నాయుడు తదితరులు ఉన్నారు.

నీటి ముంపు ప్రాంతాన్ని పరిశీలించిన ఉపసభాపతి

విశాలాంధ్ర-విజయనగరం టౌన్: కొద్ది రోజులుగా కురుస్తున్న వర్షాలకు నగరంలోని భగవాన్ నగర్ వద్ద పెద్ద ఎత్తున వరద నీరు నిలిచిపోవడంతో సంబంధిత ప్రాంతాన్ని ఏపీ శాసనసభ ఉపసభాపతి కోలగట్ల వీరభద్ర స్వామి పరిశీలించారు. బుధవారం మధ్యాహ్నం జోరు వానలో ఆయన స్వయంగా అక్కడ పర్యటించారు. పరిస్థితి పై సంబంధిత అధికారులతో మాట్లాడారు. నీరు నిల్వలేకుండా తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. భవిష్యత్తులో ఇటువంటి పరిస్థితి రాకుండా శాశ్వత పరిష్కారం యుద్ధ ప్రాతిపదికన చేపట్టాలని స్పష్టం చేశారు.

పెదంకలంలో గడప గడపకు మన ప్రభుత్వ కార్యక్రమం

విశాలాంధ్ర-సీతానగరం: మండలంలోని పెదం కలం గ్రామపంచాయతీలో బుధవారం గడప గడపకు మన ప్రభుత్వ కార్యక్రమం ఎమ్మెల్యే జోగారావు ఆద్వర్యంలో జరిగింది. గడప గడపకు వెళ్ళి వారికి ప్రభుత్వం అందజేస్తున్న సంక్షేమ పథకాలను వివరించి, వారికి ఇంకా ఏమి కావాలని అడిగి తెలుసుకున్నారు. అభివృద్ధి పనులతో పాటు సంక్షేమ పథకాలను అమలుచేసిన ఘనత వైసీపీ ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. ఈకార్యక్రమంలో ఎంపిపి బలగ రవనమ్మ,జెడ్పీటీసీ మామిడి బాబ్జీ, ఎంపీపీ ప్రతినిధి బలగ శ్రీరాములు నాయుడు, పార్టీ అధ్యక్షులు బొంగు చిట్టిరాజు, సర్పంచులు బలగ శ్రీనివాసరావు, గునుపూరు అన్నం నాయుడు,మూడడ్ల ఉమామహేశ్వరరావు, ఎంపిడిఓ ప్రసాద్,ఎంఈఓ సూరిదేముడు, సెక్రటరీలు గౌరీశ్వరి, శ్రీనివాసరావు, సోమేశ్వరరావు,మండల నాయ కులు అంబటి కృష్ణమూర్తి, పోల ఈశ్వర నారాయణ, ఆర్వీ పార్థసారథి,ఎం రామకృష్ణ, మర్రాపు ధనుంజయ, రెడ్డి అప్పల నాయుడు, పోల బలరాం, కురమానశ్రీనివాసరావు, సురగాల కిరణ్, డైరెక్టర్ ఎస్ తిరుపతిరావు, సచివాలయం ఉద్యోగులు, వాలంటీర్లు, సచివాలయం కన్వీనర్లు, గృహ సారథులు, స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

చంద్రబాబును కలిసిన టీడీపీ నియోజకవర్గ ఇన్‌ఛార్జి చిరంజీవులు

విశాలాంధ్ర-సీతానగరం: టీడీపి జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడును టీడీపీ నియోజకవర్గ ఇంచార్జి, మాజీ ఎమ్మెల్యే బొబ్బిలి చిరంజీవులు కేంద్ర పార్టీ కార్యాలయంలో బుదవారం కలిసారు. పార్టీ కార్యాలయ పిలుపుమేరకు చంద్ర బాబు నాయుడును కలిసి పార్వతీపురం నియోజక వర్గంలోని పార్టీపరిస్థితిని వివరించారు. నియోజక వర్గంలోని నాయకులంతా కలిసికట్టుగా ఉండి పనిచేయాలని, పార్టీగెలుపుకు కష్టపడి పనిచేయాలని ఆయన పిలుపునిచ్చారని తెలిపారు. రానున్న సాధారణ ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని ఇప్పటినుండి నిరంతరం పనిచేయాలని తెలిపారని చిరంజీవులు విలేకరులకు తెలిపారు. ఆయనతోపాటు పార్టీనేత గొట్టాపు వెంకటనాయుడు కూడా ఉన్నారు.

లోతట్టు ప్రాంతాలు జలమయం కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలి : కమిషనర్

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : నగరంలో లోతట్టు ప్రాంతాలు జలమయం కాకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని సంబంధిత సిబ్బందికి నగరపాలక సంస్థ కమిషనర్ ఆర్ శ్రీరాములు నాయుడు ఆదేశించారు. వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో భారీగా నీరు నిలిచిన లోతట్టు ప్రాంతాలను బుధవారం సిబ్బందితో కలిసి ఆయన పరిశీలించారు. యుద్ధ ప్రాతిపదికన నిలిచిన నీటికి అడ్డంకులను తొలగించి ప్రవహించే విధంగా ఏర్పాట్లు చేశారు. అలాగే చుట్టుపక్కల ప్రాంతాల స్థానికులకు తగు సూచనలు చేశారు. ఖాళీ ప్రదేశాలలో ఏర్పడ్డ గుంతలు, గోతులను ఎప్పటికప్పుడు పూడ్చుకోవాలని చెప్పారు. వర్షాలు కురిసే సమయంలో గుంతలలో నీరు చేరి ప్రమాదాలకు ఆస్కారం ఏర్పడుతుందని అన్నారు. ఎప్పటికప్పుడు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో పారిశుధ్య పర్యవేక్షకులు, సిబ్బంది పాల్గొన్నారు.

వీర జవాన్లను యావత్ జాతి మరువదు ...!

ఘనంగా 24వ కార్గిల్ విజయ్ దివాస్ వేడుకలు

విశాలాంధ్ర-చీపురుపల్లి: ప్రభుత్వ కాలేజ్ గ్రౌండ్ ఆవరణంలో ఆశయ యూత్ అసోషియేషన్ వారి ఆధ్వర్యంలో ఘనంగా కార్గిల్ విజయ్ దివాస్ లో దేశం కోసం వీర మరణం పొందిన జవాన్ల జోహార్లు పలుకుతూ ప్రారంభించారు. కార్యక్రమంలో ఆశయ సంస్థ అధ్యక్షులు. రెడ్డి రమణ మాట్లాడుతూ భారత సరిహద్దుల వద్ద వాస్తవాధీన రేఖను దాటి మనదేశంలో కి అక్రమంగా చొరబడిన పాకిస్థాన్ సైన్యాన్ని సుమారుగా 80 రోజులు పాటు వీరోచిత పోరాటం తో తరిమికొట్టి. 1999 జూలై 26న ఆపరేషన్ విజయ్ ను విజయవంతంగా పూర్తి చేసిన సైన్యానికి కృతజ్ఞతలు కార్గిల్. యుద్ధం లో వీరమరణం పోందిన 527 మంది భారత్ సైనికులకు కోటానుకోటి వందనాలు. కార్గిల్ యుద్ధం 1999లో భారత్ మరియు పాకిస్థాన్ దేశాల మధ్య జరిగింది. భారత్-పాకిస్థాన్‌ల మధ్య మే 8న కార్గిల్ యుద్ధం ప్రారంభమైంది. మనదేశంలోని లడఖ్, ఇతర సరిహద్దుల వద్ద ఉన్న వాస్తవాధీన రేఖను దాటి పాకిస్థాన్ సైన్యం మనదేశంలోకి ప్రవేశించింది. దీంతో భారత్ యుద్ధం చేసేందుకు సిద్ధమైంది. ఈ యుద్ధం సుమారు మూడు నెలలపాటు సాగింది అన్ని అన్నారు. కార్యక్రమంలో యువత పాల్గొన్నారు.

బడి ఈడు పిల్లలు చదువుకు దూరం కాకూడదు

విశాలాంధ్ర-పాలకొండ: బడి ఈడు పిల్లలు ఏ ఒక్కరూ చదువుకి దూరం కాకూడదని జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ అన్నారు. బుధవారం పాలకొండ పెద్ద కాపు వీధి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బడి బయట పిల్లలను పాఠశాలలో చేర్పించే ప్రత్యేక డ్రైవ్ కార్యక్రమాన్ని బుధవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఇప్పటి వరకు బడి ఈడు పిల్లలను పాఠశాలలో ఎంత మందికి చేర్పించింది, డ్రాప్ అవుట్స్ ఎంతమంది ఉన్నారు అనే విషయాలను అడిగి తెలుసుకున్నారు. పాలకొండ పరిధిలో సుమారు 176 మంది బడికి బయట ఉన్న పిల్లలను ప్రత్యేక డ్రైవ్ ద్వారా గుర్తించి పాఠశాలలో చేర్పించడం జరిగిందని తెలిపారు. ఇందులో ఇతర ప్రాంతాలకు వలసలు వెళ్లిన వారు ఉన్నారని, అటువంటివారిని గుర్తించి బడిలో చేరే విధంగా చర్యలు తీసుకున్నామని ఎన్రోల్మెంట్ ప్రత్యేక అధికారి అర్.విజయ కుమారి కలెక్టర్ కు వివరించారు. బడిలో డ్రాప్ అవుట్స్, వలసలతో దూరం అయినందుకు గల కారణాలను, పిల్లల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదలు బడి ఈడు పిల్లలు బడికి చదువుకు దూరం కాకూడదు అన్న ఉన్నతమైన ఆశయంతో ప్రభుత్వం అమ్మ ఒడి వంటి పథకాలను అమలు చేస్తూ పిల్లలు ఉన్నతంగా తీర్చిదిద్దేందుకు బాధ్యత వహిస్తుందన్నారు. ఈ ప్రత్యేక డ్రైవ్ ను సమర్థవంతంగా నిర్వహించి బడి బయట పిల్లలను పాఠశాలలో చేర్పించి ప్రభుత్వ లక్ష్యాలు సాధించాలని అధికారులను ఆదేశించారు. ఏ ఒక్క బడి ఈడు పిల్లడు తప్పకుండా వారం రోజుల్లోగా శత శాతం నమోదు అయ్యేవిదంగా కృషి చేయాలని స్పష్టం చేశారు. అనంతరం నాడు-నేడు రెండవ విడత క్రింద మంజూరైన పాఠశాల అదనపు తరగతుల భవన నిర్మాణాలను పరిశీలించారు. త్వరితగతిన పూర్తి చేసి వినియోగంలోకి తీసుకురావాలని సూచించారు. పనుల పురోగతిని పరిశీలించిన అనంతరం సంతృప్తిని వ్యక్తం చేశారు. విద్యార్థులకు జగనన్న విద్యా కానుక కిట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి ఎస్. ప్రేమ కుమార్, మండల విద్యా శాఖాధికారులు పి.కృష్ణ మూర్తి, సి హెచ్.సూంబాబు, ఉప తాసిల్దార్ వి. బుచ్చయ్య, ప్రధానోపాధ్యాయుడు సిహెచ్.సోమేశ్వర రావు, తదితరులు పాల్గొన్నారు.

అటవీ చట్టంలో మార్పులు అవసరం : ఎంపి బెల్లాన

విశాలాంధ్ర-చీపురుపల్లి : అటవీ సంరక్షణ బిల్లు 1980లో మార్పులు అవసరమని ఎంపి బెల్లాన చంద్రశేఖర్ అభిప్రాయపడ్డారు. బుధవారం పార్లమెంట్ లో ఆయన మాట్లాడారు.ప్రతిపాదిత 2023 అటవీ చట్టం 80 నాటి చట్టానికి మార్పులను ప్రతిపాదించి పర్యావరణ సంబంధిత సమస్యలను పరిష్కరించగలదని అభిప్రాయ పడ్డారు. 1980నాటి చట్టం కొన్ని భూములకు మాత్రమే వర్తించేలా గందరగోళంగా వుందన్నారు. ప్రతిపాదిత బిల్లు అటవీ సంరక్షణ చట్టం నుండి రెండు కేటగిరీల భూమిని మినహాయించిందన్నారు.ఏదైనా ప్రైవేట్ సంస్థకు అటవీ భూమిని కేటాయించే ముందు రాష్ట్ర ప్రభుత్వాలు తప్పనిసరిగా కేంద్రం నుంచి అనుమతి తీసుకోవాలని చట్టం ఆదేశించిందని పేర్కొన్నారు. అయితే, అటవీ భూమిలో అన్ని సంస్థల కార్యకలాపాలకు , కేంద్రం పేర్కొన్న నిబంధనలు, షరతులపై రాష్ట్ర ప్రభుత్వం ముందస్తు అనుమతి తీసుకోవాలని నవరణ బిల్లు ప్రతిపాదిస్తుందన్నారు.అడవులు, అడవుల పరిరక్షణ ఉమ్మడి జాబితా కిందకు వస్తాయనీ,ప్రస్తుతం కేంద్రం ఉల్లంఘిస్తున్న అంశంపై చర్యలు తీసుకునే అధికారం రాష్ట్రాలకు ఉందన్నారు.

అభివృద్ధి పనులకు డిప్యూటీ స్పీకర్ కోలగట్ల శంకుస్థాపన

విశాలాంధ్ర-విజయనగరం టౌన్: నగరంలోని 6వ డివిజన్లో 20 లక్షలతో చేపట్టనున్న అభివృద్ధి పనులకు డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి శంకుస్థాపన చేశారు. జమ్ము ప్రశాంతినగర్లలో రహదారులు, కాలువల నిర్మాణానికి నిర్మాణ పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏఎంసీ చైర్మన్ శశి భార్గవి, స్థానిక కార్పొరేటర్ ఆల్తి సత్య కుమారి మాట్లాడుతూ ఎన్నో ఏళ్లనాటి సమస్యలను కూడా డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి ప్రత్యేక దృష్టితో పరిష్కరిస్తూ అభివృద్ధి దిశగా పయనిస్తున్నారని అన్నారు. జమ్ము ప్రాంతంలో చాలా కాలం గా రహదారి సమస్య ఉన్నప్పటికీ పరిష్కారం కాలేదని ఈ పరిస్థితిని డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్ర స్వామి దృష్టికి తెచ్చిన వెంటనే రహదారి నిర్మాణానికి చొరవ చూపడం అభినందనీయమన్నారు. తమ డివిజన్ అభివృద్ధికి ఆయన ఎంతగానో కృషి చేస్తున్నారని తెలిపారు. అలాగే నగరంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలకు ఆయన శ్రీకారం చుడుతున్నారన్నారు. శంకుస్థాపనల మాస మహెూత్సవాలను నిర్వహిస్తూ ప్రతిరోజు ఏదో ఒక ప్రాంతంలో అభివృద్ధి పనులను ప్రారంభిస్తూ ఆదర్శంగా నిలుస్తున్నారన్నారు. అంతేకాకుండా ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పిస్తూ నగరాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తున్నారన్నారు. గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో స్థానిక సమస్యలను గుర్తించి 20 లక్షల రూపాయలతో కాలువలు, రహదారులను తమ డివిజన్లో ఏర్పాటు చేయడం ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మేయర్ విజయలక్ష్మి, వైసిపి నాయకులు నడిపేన శ్రీనివాసరావు, ఆల్తి శ్రీనివాసరావు, చిన్ని కృష్ణుడు, మల్లి తదితరులు పాల్గొన్నారు.

మత్స్యకారులు వేటకు పోవొద్దు

భోగాపురం తహసీల్దార్ సిహెచ్.బంగార్రాజు

విశాలాంధ్ర-భోగాపురం: మత్స్యకారులు మూడు రోజులపాటు వేటకు వెళ్లకుండా ఉండాలని తాసిల్దార్ సిహెచ్ .బంగా రాజు మండల ప్రజలకు హెచ్చరిక జారీచేశారు ముఖ్యంగా మత్స్య కారులు సముద్రం పైకి వేటకు వెళ్ళవద్దని సూచించారు. బంగాళాఖాతం మీదుగా ఉత్తరాంధ్ర, వాయువ్య దక్షిణ ఒడిశా తీరంలో అల్పపీడనం వల్ల రానున్న రోజుల్లో వాయుగుండంగా మారే అవకాశం ఉందని విపత్తుల నిర్వహణ శాఖ పేర్కొన్న రీత్యా మండలంలో మరో మూడు రోజులు విస్తారంగా వర్షాలు కురిసే అవకాశం ఉందని రేపు అక్కడక్కడ భారీ వర్షాలు ఎల్లుండి. నుంచి రెండు రోజు లపాటు మోస్తరు వర్షాలు పడే అవకాశం ఉందని కావున రైతులు వ్యవసాయ పనుల్లో పలు జాగ్రత్తలు వహించాలని అలాగే గ్రామ రెవెన్యూ అధికారులు వారి వారి గ్రామాల్లో ఉండి పరిస్థితులను పర్యవేక్షించాలని అత్యవసర పరిస్థితిలో అందరూ అందు బాటులో ఉండాలని ఆదేశించారు. అలాగే బుధవారం 58.6 మిల్లీమీటర్లు వర్షం కురువగా 27 సాయంత్రం 6 వరకు 47.4 మిల్లీమీటర్లు వర్షపాతం నమోదవుతుందని ఆయన తెలిపారు.

2024 జాతీయ బాలల పురస్కారాలకు ఆహ్వానం

రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ చైర్మన్ కేసలి అప్పారావు

విశాలాంధ్ర- విజయ నగరం : జాతీయ బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సూచనల మేరకు ప్రధాన మంత్రి రాష్ట్రీయ బాలల పురస్కారాల-2024 కోసం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుంచి దరఖాస్తుల ఆహ్వానిస్తున్నట్లు రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ చైర్మన్ కేసలి అప్పారావు బుధవారం ఓ ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.వివిధ రంగాలలో ప్రత్యేక ప్రతిభ కనబర్చిన ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రానికి చెందిన 18 సంవత్సరాల లోపు బాలికలు, బాలురు నుండి దరఖాస్తు ఆహ్వానిస్తున్నట్లు చెప్పారు. ప్రధానంగా క్రీడలు, సామజిక సేవా రంగం, ధైర్య సాహసాలు, నూతన ఆవిష్కరణలు, పర్యావరణ పరిరక్షణ, సాంస్కృతిక సంప్రదా యాలు, శాస్త్రీయ, సాంకేతిక విజ్ఞానాలు తదితర రంగాలలో ప్రతిభ కనబర్చిన బాలలు ఆగస్టు 31లోగా http://awards.gov.in వెబ్‌సైట్ ఆన్ లైన్ ద్వారా బాలల నుండి దరఖాస్తులును ఆహ్వానించడం జరుగుతుందని తెలిపారు.ఈ అంశంపై అన్ని జిల్లా కలెక్టర్ల ద్వారా విస్తృతంగా ప్రచారం చేస్తున్నట్టు చెప్పారు.

మణిపూర్ ఘటనలో దోషులను కఠినంగా శిక్షించాలి

ఆదివాసి జేఏసీ డిమాండ్

విశాలాంధ్ర-మక్కువ : మణిపూర్ ఘటనలో దోషులను కఠినంగా శిక్షించాలని ఆదివాసి జేఏసీ డిమాండ్ చేసింది. ఈ మేరకు ఆదివాసీ గిరిజన జేఏసి ఆధ్వర్యంలో మంగళవారం రాత్రి 8 గంటలకు మక్కువ మండలం, యర్రసామంత వలసలో మనిపూర్ లో ఇద్దరు గిరిజన మహిళలును నగ్నంగా వూరిగించి, అక్యాచారం చేసి హత్య చేసిన వారిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తూ క్రొవ్వొట్టులతో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా గిరిజన జేఏసి నాయుకులు మాట్లాడుతూ మణిపూర్ రాష్ట్రంలో బిజెపి అధికారంలోకి వచ్చిన తర్వాత మోయితి తెగకు ఎస్టీ జాబితాలో చేర్చడానికి ఇంఫా ల్ హైకోర్టు రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు ఆలోచించాలని ఇచ్చిన తీర్ప ఇచ్చిందని అన్నారు. దీంతో మణిపూర్ లో అగ్నిఆజ్యం పోసినట్లు అయిందని అన్నారు. కుకీ, నాగ తెగలకు అన్యాయం జరుగుతుందని కోర్టు తీర్పు వెనక్కి తీసుకోవాలని ఇంఫాల్ లో ఆందోళన చేయగా హింస చెలరేగింది అని 70 మందినీ చంపేశారని అన్నారు. అందులో భాగమే ఇద్దరు గిరిజన మహిళలను తల్లి కూతుర్లును నగ్నంగా ఊరేగించి అత్యాచారం చేసి హత్య చేశారని ఇది దుర్మార్గమని అన్నారు. బిజెపి పాలిత రాష్ట్రాలలో కులతత్వాన్ని, మతతత్వాన్ని రెచ్చగొట్టి మైనార్టీలపై దాడి చేసి చంపి వేస్తున్నారు అని అన్నారు. మణిపూర్ గిరిజన ప్రాంతంలో ఉన్న కొండల్లో ఉన్న ప్లాటినమ్ లాంటి విలువైన గనులను కార్పొరేట్లుకు అప్ప చెప్పడానికి కుల, మత తత్వాలను బిజెపి, ఆర్ ఎస్ ఎస్ లు రెచ్చగొట్టి హింస ను ప్రోతహిస్తున్నారని అన్నారు. కేంద్రంలో, రాష్ట్రం లో బిజెపి వుండగానే మణిపూర్ లో హింస ఆగడం లేదంటే అర్థం చేసుకోవాలని ఇప్పటికైనా ప్రజలంతా బిజెపి హింస రాజ కీయాలును ఎండగట్టి, బుద్ధి చెప్పాలని, పార్లమెంట్ చర్చ చేసి మణిపూర్ లో హింస ఆపాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా కమిటీ సభ్యులు తాదంగి ప్రభాకర్, ఆదివాసీ జే ఏ సి మండల కన్వీనర్ కృష్ణ, పంచాయితీ యూత్ లీడర్ దాసు గిరిజనులు పాల్గొన్నారు.

సంతగయిరమ్మపేట యూపీ స్కూల్లో ఘనంగా కార్గిల్ విజయ్ దివస్

విశ్రాంత సైనికుడ్ని సన్మానించిన విద్యార్థులు, ఉపాధ్యాయులు

విశాలాంధ్ర-శృంగవరపుకోట: మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో కార్గిల్ విజయ్ దివస్ వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. హెచ్.ఎం కె.బంగారు నాయుడు ఆద్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో గ్రామానికి చెందిన విశ్రాంత భారత సైనికుడు పొట్నూరు ఎల్లారావు ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ప్రధానోపాధ్యాయుడు కె.బంగారునాయుడు మాట్లాడుతూ కాశ్మీరుని అక్రమించాలనే దురుద్దేశంతో పాకిస్థాన్ సైన్యం 1999 మే నెల 3న నియంత్రణ రేఖ దాటి భారత్ లోకి చొచ్చుకొని రావడం వలన ఈ చర్యలను భారత సైన్యం ధీటుగా, ధైర్యంగా ఎదుర్కొని కాశ్మీర్ ప్రాంతంలో 9 పర్వతాలు దాటించి పాకిస్తాన్ సైన్యంను తరిమికొట్టిందని, సుమారు 60 రోజులు పైగా జరిగిన ఈ యుద్ధంలో భారత్ సైనికుల ధాటికి తట్టుకోలేక పాకిస్తాన్ సైన్యం 1999 జులై 26వ తేదీన వారి స్తావరాలను విడిచిపెట్టి వెళ్లిపోయినందని గుర్తు చేశారు. పాక్ సైన్యంపై భారత్ సాధించిన ఈ విజయాన్ని కార్గిల్ విజయ్ దివస్ గా జరుపుకుంటున్నామని స్పష్టం చేశారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎల్లారావు మాట్లాడుతూ నాటి కార్గిల్ యుద్ధంలో ఎముకలు కొరికే చలిలో ఎత్తైన పర్వతాలను ఎక్కి పాక్ సైన్యంతో పోరాడి భారత్ సైన్యం కాశ్మీర్ ను రక్షించిందని తెలిపారు. అయితే ఈ యుద్ధంలో సుమారు 527 మంది భారత్ సైనికులు దేశంకోసం ప్రాణాలు అర్పించారని, ఇల్లు, కుటుంభం, తల్లిదండ్రులు, భార్యాబిడ్డలను వదిలి దేశం కోసం సైనికులు ఎంతో త్యాగం చేస్తున్నారని అటువంటి సైనికునిగా దేశం కోసం త్యాగం చెయ్యడం ఎంతో గర్వంగా ఉందన్నారు. ఉపాధ్యాయుడు కె. శ్రీరామమూర్తి మాట్లాడుతూ దేశం కోసం జవాన్, కిసాన్ రెండు కళ్ళు వంటి వారన్నారు. వారిని మనస్ఫూర్తిగా గౌరవించాలని సూచించారు. ఈ నాటి కార్యక్రమానికి భారత సైనికుడు రావడం ఎంతో ఆనందంగా ఉందని ఉద్వేగానికి లోనయ్యారు. అనంతరం పాఠశాల సిబ్బంది భారత జవాన్ పొట్నూరి ఎల్లారావుని ఘనంగా సన్మానించారు. అనంతరం పిల్లలకు సైనికుడు ఎల్లరావు మిఠాయిలు పంపిణీ చేశారు. పిల్లలు భారత సైనికునికి పాదాభివందనం చేసి ఆయనతో ఫోటోలు తీసుకోవడానికి ఉత్సాహం చూపించారు. భారత సైనికునికి ఇంతటి గౌరవాన్ని ఇచ్చినందుకు ఎల్లారావు ప్రధానోపాధ్యాయునికి, ఉపాధ్యాయ సిబ్బందికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యాలయంలో ఉపాధ్యాయులు ఎస్.ఈశ్వరరావు, జి. వెంకటరావు, ఎస్. శ్రీనివాస రావు, ఎల్.వెంకటరావు పాల్గొన్నారు.

నాలుగేళ్ల పాలనలో రాష్ట్రాన్ని నలబై ఏళ్ల వెనక్కి నెట్టేసిన జగన్ రెడ్డి

మాజీ ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి

విశాలాంధ్ర-శృంగవరపుకోట : నాలుగేళ్ల పాలనలో రాష్ట్రాన్ని నలబై ఏళ్ల వెనక్కి ముఖ్యమంత్రి జగన్ రెడ్డి నెట్టేశారని మాజీ ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి అన్నారు. మండలంలోని ఎస్.కోట సీతారాంపురం, రేవళ్ళపాలెం గ్రామాలలో మండల పార్టీ అధ్యక్షులు జి.ఎస్.నాయుడు ఆధ్వర్యంలో భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమాన్ని మంగళవారం రాత్రి నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మాజీ ఎమ్మెల్యే లలితకుమారిని ఆ గ్రామ మహిళలు హారతులిచ్చి బ్రహ్మరథం పట్టారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ మహానాడు వేదికగా మహిళలకు మహాశక్తిలో భాగంగా విడుదల చేసిన మినీ మేనిఫెస్టో రాష్ట్ర ప్రజలకు చాలా మేలు కలుగుతుందని మహిళలకు వివరించారు. క్షేత్రస్థాయిలో వైసీపీ ప్రభుత్వ వైఫ్యలాలను ఎండగట్టాలని తెలుగుదేశం పార్టీ నాయకులను, కార్యకర్తలను కోరారు. ఈ నాలుగున్నర సంవత్సరాల జగన్మోహన్ రెడ్డి చేతకాని పాలనలో ఆంధ్ర రాష్ట్రము అన్ని రంగాల్లో దివాళా తీసిందన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రజలపై అధిక అప్పుల బారిన మోపి తన గొప్పల కోసం రాష్ట్ర ప్రజలను తిప్పలు పెడుతున్నారని విమర్శించారు. అంతేకాకుండా నాలుగున్నర వైసీపీ జగన్మోహన్ రెడ్డి పాలనలో ఆంధ్ర రాష్ట్రాన్ని అన్ని విధాల, అన్ని రంగాల్లోనూ నల్బైయేళ్ల వెనక్కి నెట్టేసి జగన్ రెడ్డి గొప్పలు చెప్పుకుంటున్నారని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో ఎస్.కోట మండల బీసీ సెల్ అధ్యక్షులు దోకుల అచ్చెంనాయుడు, సీతారాంపురం గ్రామ పార్టీ అధ్యక్షులు మిదతాన త్రినాథ్, చొప్ప శ్రీనివాసరావు, దోకుల శ్రీనివాసరావు, మాజీ ఎంపీపీ రెడ్డి వెంకన్న, రాష్ట్ర ఐటీడీపీ కార్యదర్శి చెక్కా కిరణ్ కుమార్, విశాఖ టీడీపీ పార్లమెంటరీ కార్యనిర్వాహక కార్యదర్శి కాపుగంటి శ్రీనివాసు, విశాఖ టీడీపీ పార్లమెంటరీ నాయినిబ్రహ్మణ సాధికార సమితి కమిటీ సభ్యులు కోరువాడ రమేష్, పెదగాడ రాజు, మాజీ వార్డు మెంబర్ పొట్నూరు ధనలక్ష్మి, జెడ్పీటీసీ అభ్యర్థి భీశెట్టి అరుణ, మాజీ ఎంపీటీసీ వి. శివరామకృష్ణ, చొప్ప గద్దెం నాయుడు, సర్పంచ్ మేడిసెట్టి అప్పలరమణ, బూత్ కన్వీనర్ ఎం.రామునాయుడు, పైడితల్లి, కార్యకర్తలు, వార్డు మెంబర్లు పాల్గొన్నారు.

34 కేజీల గంజాయి పట్టివేత

ముగ్గురు అరెస్ట్

విశాలాంధ్ర-సాలూరు రూరల్: మండలంలో దండిగా గ్రామంలోని కూడలి వద్ద మంగళవారం సాయంత్రం మోటార్ సైకిల్ పై తరలిస్తున్న 34.54 కేజీల గంజాయిని పట్టుకొని,ముగ్గురు వ్యక్తులను అరెస్ట్ చేయడంతో పాటు బైక్ ని సీజ్ చేశామని రూరల్ సిఐ ధనుంజయ నాయుడు,ఎస్సై ప్రయోగమూర్తిలు తెలిపారు.బుధవారం రూరల్ సర్కిల్ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో సిఐ ధనుంజయ నాయుడు వివరాలను వెల్లడించారు. ఒడిషా నుంచి కొఠియా గ్రామాల మీదుగా ఆంధ్రప్రదేశ్ కు ముగ్గురు వ్యక్తులు మోటారు సైకిల్ పై గంజాయిని రవాణా చేస్తున్నారని ముందుగా అందిన విశ్వసనీయ సమాచారం మేరకు దండిగా గ్రామం వద్ద రూరల్ ఎస్సై ప్రయోగమూర్తి తమ సిబ్బందితో కలసి వాహన తనిఖీలు నిర్వహించారన్నారు.ఆ సమయంలో ఒక మోటారు సైకిల్ పై ముగ్గురు వ్యక్తులు అనుమానాస్పదంగా వెళ్తుండగా వారిని ఆపి తనిఖీచేయగా,వారి వద్ద నుండి 34.54 కేజీల గంజాయిని స్వాధీనం చేసుకుని,బైక్ ని సీజ్ చేశామన్నారు.పట్టుబడిన నిందితులను విచారించగా బీహార్ రాష్ట్రానికి చెందిన దీపు కుమార్ ఒడిషా రాష్ట్రం లో గంజాయిని కొనుగోలు చేసి ఒడిషా వాసుల సహాయంతో ఆంధ్రప్రదేశ్ మీదుగా తరలించి జార్కండ్ సరిహద్దు లలో విక్రయిస్తూ ఉంటాడన్నారు. అందులో భాగంగా మంగళవారం కూడా తరలిస్తుండగా పట్టుబడ్డారన్నారు.పొట్టంగి బ్లాక్ కి చెందిన జోషఫ్,జాకబ్ లు సహాయపడినట్లు వెల్లడించారు. నిందితులు ముగ్గురిని అరెస్ట్ చేసి రిమాండ్ కి పంపించామన్నారు. గంజాయి అక్రమ రవాణాలో ఎవరెవరి ప్రమేయముందన్నదో కేసు దర్యాప్తు లో తెలుస్తుందన్నారు.గంజాయి సరఫరా చేసే వారి వివరాలతో పాటు వినియోగించే వారి వివరాలను తెలుసుకొనే ప్రయత్నం చేస్తామన్నారు. ప్రజలు కూడా తమకు సహకరించాలని,ఏదైనా సమాచారం ఉంటే పోలీసులకు ఇవ్వాలని కోరారు. విద్యార్థులు, యువత మత్తు పదార్థాల జోలికి వెళ్లి జీవితాలు నాశనం చేసుకోవద్దన్నారు.

కండ్లకలక అంటే ఏమిటి?

- కండ్లకలక లక్షణాలు ..
- మొదట్లోనే నివారించుకోవడం ఉత్తమం : డాక్టర్ ఎ.నీల

విశాలాంధ్ర-శృంగవరపుకోట : ఈ సీజన్లో ముఖ్యంగా చెప్పుకోవాల్సింది కండ్ల కలక. ప్రస్తుతం మన రాష్ట్రంలో చాలా కండ్లకలక కేసులు పెరుగుతున్నాయని అంటు న్నారు. నిపుణులు. వాతావరణంలో జరిగే మార్పులు దీనికి ప్రధాన కారణ అంటున్నారు. అయితే ఈ కళ్ళ ఇన్ఫెక్షన్కు గురైనా.. సరైన జాగ్రత్తలు పాటించి డాక్టర్స్ సూచించిన ఐ డ్రాప్స్ వేసుకుంటే ఇంట్లోనే దీనిని తగ్గించుకోవచ్చు అంటున్నారు. అవేంటో ఇప్పుడు తెలుసుకుందాం. దీర్ఘకాలంగా, అకారణంగా కురుస్తున్న వర్షాల కారణంగా కండ్లకలక వంటి కంటి ఇన్ఫెక్షన్లు పెరుగు తున్నాయి. వాటి లక్షణాలు.. కన్ను ఎర్రగా మారడం, కంటి నుండి నీరు కారడం, కంటి రెప్పలు వాపు లేదా ఉచ్చిపోవటం, నిద్రపోయినప్పుడు కళ్ళరెప్పలు అంటుకుపోవడము, కంటి నుండి పుసులు రావటం, కంటి నొప్పి, దురద, మంట వంటి లక్షణాలు ఉంటాయి. ఇక కంటి గుడ్డు చుట్టూ ఉండే తెల్లని పొర, కంటి రెప్పల వెనక ఉండే పొరను కండ్జైటైవా అంటారు. కళ్లు తెరచి ఉండటంతో దుమ్ము ధూళి, వేడి, చలి, నీళ్లు ఏదైనా ప్రభావం చూపించొచ్చు. దీంతో ఇన్ఫెక్షన్ వచ్చే అవకాశం ఉంటుంది. దానినే కండ్ల కలక అంటాం. దీనినే మద్రాస్ ఐ, పింక్ ఐ అని ఇంగ్లీషులో పిలుస్తారు.

కండ్ల కలకకు చికిత్స

యాంటీబయోటిక్ డ్రాప్స్, లూబ్రికాటింగ్ డ్రాప్స్, అరుదైన పరిస్థితిలో పెయిన్ కిల్లర్ వాడాల్సి వుంటుంది.

కారణాలు

బాక్టీరియా కండ్లకలక ప్రమాద కరమా? ఎవరికి.. ఎందుకు ప్రమాదకరం? మాములుగా బాక్టీరియా ద్వారా సంక్రమించిన కండ్లకలక వారం రోజుల్లో తగ్గిపోతుంది. కాని వైరస్ వలన సంక్రమించినది 3 వారాల వరకు ఉంటుంది. నెలల పిల్లలకు లేదా రోజులు పసి పిల్లలకు ఇది కొంచెం ప్రమాదకరం. కండ్ల కలక లేదా కంజక్టివిటీస్ ముదురి తెల్లకన్ను గుడ్డు ప్రక్కన ఉన్న నల్ల గుడ్డు (కోర్నియ) మీద ప్రాచీ కరటయటిస్ గా మారి అది తగ్గాక చిన్న లేదా పెద్దగా తెల్ల మచ్చలు ఏర్పాడుతాయి, దీనినే కోర్నియల్ స్కార్స్ అంటారు. దీని ద్వారా చూపు మందగిస్తుంది. కొందరిలో ఈ కోర్నియా పూర్తిగా అల్సర్ (తెల్లటి మచ్చ) అయ్యి చిన్న రంధ్రం ఏర్పడి పూర్తిగా చూపు పోయే ప్రమాదం ఏర్పడుతుంది.

తీసుకోవాల్సిన జాగ్రత్తలు, నివారణ..

మన పరిసరాలలో(ఆఫీసులో, స్కూల్లో, కాలేజీలో, ఆసుపత్రిలో, ఇంట్లో) ఎవరైనా కండ్లకలకతో ఉండి నట్లయితే వారికి కొంచెం దూరంగా ఉండటం, వాళ్ళు వాడిన వస్తువులు (టవల్స్, సబ్బులు మొదలగు వంటివి) తాకడం, వాడటం చేయరాదు. పొరపాటున ముట్టుకున్న తరచు చేతులు నీళ్లతో శుభ్రపరచుకుంటూ ఉండాలి. కళ్ళ కలక ఉండినట్లయితే కళ్లద్దాలు వాడటం చాలా అవసరం.

మొదట్లోనే నివారించుకోవడం ఉత్తమం

కండ్లకలక అనేది చాలా సాధారణ కంటి జబ్బు అయినా మొదట్లోనే దానిని నివారించుకోవాలి. పెద్దగా ఆందోళన చెందాల్సిన అవసరం లేకున్నా తగు జాగ్రత్తలు పాటిస్తు, కళ్ళను మంచి నీటితో శుభ్రపరుస్తూ ఉంటే అరికట్టవచ్చు. పరిస్థితి తీవ్రత్తని బట్టి మీ దగ్గరలో ఉన్న కంటి వైద్యులను సంప్రదించాలి. వైద్యుల సూచన మేరకు మాత్రమే సరైన ఐ డ్రాప్స్, యాంటీబయోటిక్ వంటి మందులు వాడాల్సి ఉంటుంది. ఇక చిన్న కండ్ల కలకే కదా ఏం చేస్తుందని అశ్రద్ధ చేస్తే కంటి చూపుపై ప్రభావం పడుతుంది, ఒక్కోసారి కంటి చూపు కోల్పోయే పరిస్థితి కూడా తలెత్తవచ్చు.

- డాక్టర్ ఎ.నీల, సీహెచ్సీ సూపరింటెండెంట్, శృంగవరపుకోట.

సామూహిక వయ్యారిభామ కలుపు నివారణ

డాక్టర్ వైయస్సార్ పొలంబడి

విశాలాంధ్ర-పాచిపెంట: వయ్యారిభామ కలుపుమొక్కలు పశువులకు మనుషులకు వ్యాధులను కలుగజేయడమే కాకుండా జీవ వైవిధ్యాన్ని పూర్తిగా దెబ్బతీస్తుందని వ్యవసాయ అధికారి కే తిరుపతిరావు అన్నారు.పర్యావరణ పరిరక్షణ డాక్టర్ వైయస్సార్ పొలంబడిలో ఒక భాగమని అన్నారు. సామూహిక నిర్మూలన పద్ధతుల ద్వారా పూత రాకముందే వయ్యారి భామలు పూర్తిగా నిర్మూలించాలని వ్యవసా యాధికారి సూచించారు. అమ్మ వలస గ్రామంలో పత్తి పంటపై 14 వారాలపాటు నిర్వహించే డాక్టర్ వైయస్సార్ పొలంబడి ఐదవ వారం కార్యక్రమంలో మాట్లాడుతూ రైతులు కలుపు మొక్కలతో పాటు కలుపు మందులపై కూడా అవగాహన కలిగి ఉండాలని అన్నారు. డాక్టర్ వైయస్సార్ పొలంబడి కార్యక్రమంలో దీనిపై అవగాహన కల్పిస్తామని తెలిపారు. రసాయన ఎరువులు విచక్షణ రహితంగా వాడటం వలన భూమిలో జీవవైవిధ్యం దెబ్బతిని వానపాములు పూర్తిగా నిర్మూలించబడతాయని కాబట్టి రైతులు కేవలం రసాయన ఎరువుల మీద మాత్రమే ఆధారపడకుండా రసాయన మరియు సేంద్రియ ఎరువులు సమ్మిళితంగా వాడుకోవాలని తెలిపారు. యూరియాతో వానపాములు చనిపోవుట: విచక్షణారహితంగా ఎరువులు వాడటం ఎంత ప్రమాదకరమో తెలుపుతూ యూరియా తగిలిన 10 సెకండ్లలోపే వానపాములు చనిపోయే ప్రయోగాన్ని రైతులకు చూపించి విచక్షణ రహితంగా రసాయనాలు వాడటం ఎంత ప్రమాదకరమో తెలిపారు. సేంద్రియ ఎరువులతో పొటాష్ తయారీపై రైతులుకి అవగాహన కల్పించారు. 200 కిలోల పశువుల పెంటలో అర లీటరు పొటాషియం శాల్యూబులైజింగ్ బ్యాక్టీరియాను కలిపి పొలంలో కలియ దున్నుకోవడం ద్వారా భూమిలో ఉన్న కరగని పొటాష్ ను కరిగించి మొక్కలకు అందేలా చేస్తుంది అనే ప్రయోగాన్ని వి ఏ ఏ మోహనకృష్ణ ఆధ్వర్యంలో చేసి చూపించారు. చేప వ్యర్థాలు పంటలకు పంటలకు ఎంతోబలము ఇస్తాయని తెలిపారు: చేప వ్యర్థాలు మరియు బెల్లము సమ నిష్పత్తిలో కలుపుకుని ఒక కుండలో 15 రోజులు పాటు నిల్వ ఉంచి ప్రతిరోజు ఉదయం సాయంత్రం కలుపుతూ 15వ రోజు వడగట్టి ఒక లీటరు నీటికి 2.5 మిల్లీ లీటర్ల మీనామృతాన్ని కలుపుకొని అన్ని పంటలలో బలం కోసం ఆరోగ్యవంతమైన పంట కోసం పిచికారీ చేసుకోవచ్చని ఏపీ సీ ఎన్ ఎఫ్ సి ఆర్ పి బాలకృష్ణ తెలిపారు అనంతరం మీనామృతం తయారీ చూపించి గట్లపై ఉన్న వయ్యారి భామ కలుపును నిర్మూలించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్ద రేయి అప్పారావు ఐ సి ఆర్ పి విజయ్ మరియు రైతులు పాల్గొన్నారు.

28న జిల్లా ఖజానా సహా నాలుగు కార్యాలయాలు ప్రారంభం

విశాలాంధ్ర- విజయ నగరం: నగరంలోని కలెక్టర్ కార్యాలయ సమీపంలో కొత్తగా నిర్మించిన ఆర్థిక మంత్రిత్వశాఖ కార్యాలయాల సముదాయాన్ని(ఇంటిగ్రేటెడ్ ఫైనాన్స్ కాంప్లెక్స్) రాష్ట్ర విద్యా శాఖ మంత్రి బొత్స సత్యనారాయణ జులై 28న ప్రారంభించనున్నట్టు జిల్లా ఖజానా అధికారి ఆర్.ఏ.ఎస్.కుమార్ వెల్లడించారు. ఆరోజు ఉదయం 10.30 గంటలకు జరిగే కార్యక్రమానికి డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి అధ్యక్షత వహిస్తారని, జిల్లాకు చెందిన ప్రజాప్రతినిధులు, అధికారులు, ఖజానా శాఖ డైరెక్టర్ ఎస్.మోహనరావు పాల్గొంటారని తెలిపారు. రూ.14.30 కోట్ల వ్యయంతో మూడు అంతస్తుల్లో నిర్మించిన ఈ భవన సముదాయంలో జిల్లా ఖజానా అధికారి కార్యాలయంతో పాటు, పే అండ్ అకౌంట్స్ కార్యాలయం, ఏ.పి.ప్రభుత్వ బీమా కార్యాలయం, జిల్లా ఆడిట్ అధికారి(స్టేట్ ఆడిట్) కార్యాలయం ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు.

తంతంతసీతానగరం ఆనకట్ట కుడి, ఎడమ కాలువలసాగునీరు విడుదల

విశాలాంధ్ర - సీతానగరం : మండలంలో గల సుమారు 10 గ్రామాలకు సాగునీరు అందించే కొత్తవలస ఆనకట్ట కాలువలు ద్వారా సాగునీరును ఎమ్మెల్యే అలజంగి జోగారావు స్థానిక ప్రజా ప్రతి నిధులు, నాయకులతోకలిసి ఆనకట్ట వద్ద పూజలు చేసికుడి, ఎడమ కాలువల ద్వారా బుదవారం విడుదల చేశారు. ఈఆనకట్ట పరిధిలోసుమారు 3,850 ఏకరాల పంట పొలాలకు ఖరీఫ్ సీజన్లో వరినాట్లు వేసుకునేందుకు సాగునీరు ఎంతగానో రైతన్నలకు దోహద పడుతుందన్నారు. ఆయుకట్టు పరిదిలోని చివరి ఎకరావరకు కూడా సాగు నీరు అందించడం కొరకు చర్యలు తీసుకుంటామని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ సభ్యులు మామిడి బాబ్జీ, మండల పార్టీ అధ్యక్షులు బొంగు చిట్టి రాజు, మాజీ అనకట్ట ఛైర్మన్ తెంటు వెంకటఅప్పల నాయుడు, సీనియర్ నాయకులు పోల ఈశ్వర నారాయణ, మ(క్రాపు ధనుంజయ, ఆయా గ్రామాల సర్పంచులు తిరుపతి నాయుడు, నారాయణరావు, రెడ్డి అప్పల నాయుడు, అప్పారావు, శ్రీనివాసరావు, ఎంపీటీసీ సభ్యులు పి సత్యన్నారాయణ, సూర్యనారాయణ, బుజ్జి, పిఎసిఎస్ చైర్మన్లు, డైరెక్టర్లు, వైసీపీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, రైతులు పాల్గొన్నారు.

మత్స్యకారుల సమస్యలు పరిష్కరించాలి

విశాలాంధ్ర - తెర్లాం, బాడంగి : బుధవారం బాడంగి మండలం పాల్తేరు గ్రామ బొబ్బిలి సొసైటీ ద్వారా మత్స్యకారుల సమస్యలు 200 కుటుంబాలు ఉన్నాయి. అప్పల నాయుడు చెరువుని పాల్తేరు మత్స్యకారులు చేస్తున్నారు ఆ చెరువుకి సరైన రోడ్డు లేనందున కొనుక్కున్న చేపలు చిరులే వేస్తారు ఆ పట్ట మీదే ఆధారం ఆధారపడి ఉంటారు ప్రభుత్వం సముద్ర తీర ప్రాంతంలో ఉన్నటువంటి వ్యక్తులకి పదివేల రూపాయలు వేడి జరుగుతుంది. ఇదే ఆధారంపై ఉన్న మత్స్యార్లకు ప్రభుత్వం ఏ విధమైన సహకారం చేయలేదు ఇంతకుముందు గవర్నమెంట్ ఉండేటప్పుడు మాకు సైకిల్లను వాళ్ళు రకరకాల కార్యక్రమాలు ఆ ప్రభుత్వం చేసింది ఈ ప్రభుత్వం వచ్చిన తర్వాత మమ్మల్ని పట్టించుకున్న వారి లేరని దాని మీదే ఆధారపడుతున్నాడట మా బ్రతుకులు బాగు చేస్తామని ప్రకటించిన పెద్దలు మాకు కేవలం సహకారం లేదని నిన్ను దీపాలుగా సంబంధిత అధికారుల దగ్గరికి వెళ్లిన పట్టించుకోలేదని బొబ్బిలి మత్స్యకారుల సంఘం డైరెక్టర్ సత్యనారాయణ వీడియో రూపంలో కాంగ్రెస్ పార్టీకి తెలియజేశారు. ఆ సంఘంలో హరిజన గిరిజనులు ఎక్కువ శాతం మంది ఉన్నారు పై సమస్యలను జిల్లా పెద్దల కాంగ్రెస్ పార్టీ ద్వారా ఆంధ్రప్రదేశ్ పిసిసి అధ్యక్షులు మరియు రేపు ఆగస్టులో విశాఖకు రాహుల్ గాంధీ పర్యటనలో ఒక వినతిపత్రం ఇస్తామని హామీ ఇవ్వడం జరిగింది.

కే.జి.పూడి బడి బస్సును కోటయ్యగరువుకి నడపాలి

ఆర్టీసీ డిపో మేనేజర్ కే.రమేష్‌కు వినతి

విశాలాంధ్ర - వేపాడ : మండలంలోని బొద్దాం మీదుగా కొండ గంగుపూడి వరకు నడుస్తున్న బడి బస్సును కోటయ్య గరువు వరకు పొడిగించాలని ఏపీ రైతు సంఘం ఏపీ ఆదివాసీ గిరిజన సంఘం నాయకులు చల్లా జగన్, సుకురు గంగులు శృంగవరపుకోట డిపో మేనేజర్ కె. రమేష్ కి వినతిపత్రం బుధవారం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శృంగవరపుకోట ఆర్టీసీ డిపో నుంచి బడి బస్సును కొండగంగుపూడికి నడపడం వలన చాలా ఉపయోగ పడుతున్నది. ఈ సర్వీసు వలన చాలా మంది గిరిజన బీసీ విద్యార్థులు చదువుకొ గలుగుతున్నారు. కాని కొండగంగుపూడి బస్టాప్ నుంచి నుంచి సమారు 2 కిలో మీటర్ల దూరం గల కోటయ్యగరువు, బందవలసకు చెందిన 10మంది పిల్లలు బస్సు సౌకర్యం లేక బడికి దూరంగా ఉంటున్నారు.బడి ఈడు పిల్లలు బడిలో ఉండాలన్న ప్రభుత్వ నినాదం అమలు కాలేదని, గిరిజన పిల్లలను, బడికి పంపి వారిని చదువుకునే వీలుగా బస్సు సౌఖర్యం కల్పించా లని ఆ వినతిలో కోరారు. అలాగే కొండగంగుపూడి బడి బస్సు మూడు ట్రిప్పులు తిరుగు తుందని కాని కోటయ్య గురువుకు ఉదయం సాయంత్రం బడి బస్సు పంపిస్తేచాలని కోరారు.

కలిసికట్టుగా ఉండి గ్రామాన్ని అభివృద్ధి చేద్దాం

విశాలాంధ్ర - పూసపాటిరేగ : గ్రామ ప్రజలందరూ పార్టీలకు అతీతంగా కలిసికట్టుగా ఉండి గ్రామాన్ని అభివృద్ధి చేసుకుందామని పతివాడ ఎంపీటీసీ మరియు మండల వైసీపీ పార్టీ అధ్యక్షుడు అయిన పతివాడ అప్పలనాయుడు అన్నాడు బుధవారం ఉదయం పతివాడ కార్యక్రమంలో జగనన్న సురక్ష కార్యక్రమం జరిగింది ఈ కార్యక్రమంలో 11 రకాల ధ్రువపత్రాలు గ్రామ ప్రజలకు అందించారు ఈ కార్యక్రమంలో ప్రజలు ఉద్దేశించి ఆయన ప్రసంగించారు ప్రజలకు అవసరాలు తగ్గట్టుగా ఏది కావలిస్తే అది తక్షణమే చేయడానికి మండల ఎంపీపీ గాని ఎమ్మెల్యే గాని ఎంపీ గాని అందరూ ఎంతో సుముఖం గా ఉన్నారని అయితే అభివృద్ధి కార్యక్రమాల్ని ఊరిలో ఉన్న చిన్న చిన్న గొడవల వల్ల పంతాలు పట్టింపులు వల్ల ఆపుకోవద్దని వ్యక్తిగతంగా ఎటువంటి ద్వేషాలు విద్వేషాలు ఉన్న ఊరు కోసం అవసరమైనప్పుడు ఒకటిగా పని చేయాలని ఆయన కోరారు ఈ కార్యక్రమంలో ప్రతివాడు అప్పలనాయుడుతో పాటు మండల ఎంపీపీ చంటరాజు వైసీపీ యూత్ లీడర్ శ్రీనివాసరావు ఎంపీడీవో రామారావు ఈవోపిఆర్డి శ్రీనివాస్ మండల నాయకులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

విజయవాడలో సీ ఫుడ్ ఫెస్టివల్

విశాలాంధ్ర - పార్వతీపురం టౌన్ : విజయవాడలో సీ ఫుడ్ ఫెస్టివల్ జులై 28, 29, 30 తేదీల్లో ఏర్పాటు చేయడం జరుగుతుందని జిల్లా మత్స్య శాఖ అధికారి వేముల తిరుపతయ్య తెలిపారు. ఈ మేరకు ఫుడ్ ఫెస్టివల్ పోస్టర్ ను జిల్లా మత్స్యశాఖ అధికారి బుధవారం మత్స్య శాఖ కార్యాలయంలో విడుదల చేశారు. సీ ఫుడ్ ఫెస్టివల్ ను మత్స్యశాఖ మరియు భూమి ఆర్గానిక్స్ సంస్థ సంయుక్తంగా ఏర్పాటు చేస్తున్నారని చెప్పారు. ఫుడ్ ఫెస్టివల్ విజయ వాడలో 'ఎ ' కన్వెన్షన్ సెంటర్ లో జరుగుతుందని ఆయన చెప్పారు. ఫిష్ ఆంధ్రా మినీ షాపులను, ఫిష్ ఆంధ్రా స్పోక్స్ రూ.10 లక్షల యూనిట్లు, రూ. 20 లక్షల యూనిట్స్, రూ. 50 లక్షల యూనిట్లు, కోటి రూపాయలు విలువ గల ఆక్వాహబ్ యూనిట్లు ప్రమోట్ చేయడానికి, ప్రోత్సహించుటకు, ప్రజల్లో చేపలు, వాటి ఉత్పత్తులను, వాటి వల్ల ప్రయోజనాలను తెలియజేయుటకు సీ ఫుడ్ ఫెస్టివల్ నిర్వహిస్తున్నారని తెలిపారు. వీటిలో కేవలం 699 రూపాయలకే అన్ లిమిటెడ్ ఫుడ్ అందజేస్తున్నారని చెప్పారు. పిల్లలకు అలవాటు చేయుటకు ఉచితముగా సీ ఫుడ్డు అందజేస్తున్నారని ఆయన పేర్కొన్నారు. ఇందులో మంచినీటి ఫిష్, సి ఫుడ్ అన్ని రకాల స్టాల్స్ ను నిర్వహిస్తారని అన్నారు. వివరాలకు మొబైల్ నెంబర్లు 89469655, 931870494 సంప్రదించ వచ్చని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో సాలూరు ఎండిఓ శ్రీమతి శ్రీదేవి, పాలకొండ ఎఫ్డిఓ డి. గోపికృష్ణ, ఐఎఫ్సిఎస్ ప్రెసిడెంట్ శ్రీనివాస్, అప్పారావుపాల్గొన్నారు.

మహాశక్తి చైతన్య రథంను ప్రారంభించిన కోళ్ల

విశాలాంధ్ర - వేపాడ/ లక్కవరపుకోట : రాష్ట్ర తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు మహాశక్తి పేరిట తయారు చేసిన చైతన్య రథంను బుధవారం లక్కవరపుకోట లోని వారి నివాసం వద్ద శృంగవరపుకోట నియోజకవర్గం ఇన్చార్జి మాజీ ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి సింహాచలం దేవస్థానం వేద పండితులచే ప్రత్యేక పూజలు చేయించి మహాశక్తి రథంను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నియోజకవర్గంలో మహా శక్తి చైతన్య రథంతో ప్రచారం నిర్వహించడం జరుగుతుందని ఈ మహాశక్తి రథంపై తెలుగుదేశం పార్టీ విడుదల చేసిన మినీ మేనిఫెస్టో ప్రజలకు అర్థమయ్యే విధంగా రూపొందించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యనిర్వాహక కార్యదర్శి కోళ్ల బాలాజీ అప్పల రాంప్రసాద్, టిడిపి రాష్ట్ర బీసీ సెల్ అధికార ప్రతినిధి కోళ్ల వెంకటరమణ (శ్రీను), టిడిపి రాష్ట్ర అయ్యారక సాధికార సమితి కన్వీనర్ బంగారు రమేష్, కొత్తవలస మండల పార్టీ ఉపాధ్యక్షులు ఎల్లపు సూరిబాబు, కొత్తవలస మండల పార్టీ ప్రధాన కార్యదర్శి కనకాల శివ, విశాఖ టీడీపీ పార్లమెంటరీ కార్యనిర్వాహక కార్యదర్శి విరోతి శివాజీ, నియోజకవర్గ తెలుగుయువత ఉపాధ్యక్షులు ఖాసాపేట గ్రామ సర్పంచ్ కోళ్ల భూపాల్ నాయుడు, టిడిపి సీనియర్ నాయకులు పొట్నూరు వెంకట రత్నాజీ, గొంప దుర్గ ఉమేష్, నియోజకవర్గ వాణిజ్య విభాగం సభ్యులు ఇమంది దేముడు బాబు, గొంప రాంబాబు, గండి శ్రీరామూర్తి, సిరిమళ్ల పైడిరాజు, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

పిహెచ్‌సిలో డెలివరీలు పెంచండి : జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి

విశాలాంధ్ర - సీతానగరం : పెదంకలం ప్రాదమిక ఆరోగ్య కేంద్రంలో డెలివరీలు ఎక్కువ జరిగేలా వైద్యాధికారి, వైద్య ఆరోగ్య సిబ్బంది పనిచేయాలని పార్వతీపురం మన్యం జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టరు బి.జగన్నాధం పిలుపు నిచ్చారు. బుదవారం ఆయన నిడగల్లు, బూర్జ సబ్ సెంటర్లతో పాటు పెదంకలం పిహెచ్‌సిను సందర్శన చేశారు. గర్భిణీలకు దగ్గరలో ఉండే ప్రాధమిక ఆరోగ్య కేంద్రాల వద్ద డెలివరీలు జరిగితే వారికి ఎంతో మేలు చేకూరుతుందని తెలిపారు. దీనిపై దృష్టి పెట్టాలని కోరారు. పి హెచ్‌సిల ద్వారా, సబ్ సెంటర్లు ద్వారా రోగులకు మెరుగైన వైద్య చికిత్సలు, సేవలు అందించేందుకు కృషి చేయాలని కోరారు. ప్రాదమిక ఆరోగ్య కేంద్రంలో అన్ని అంశాలపట్ల ఆయన సంతృప్తి వ్యక్తంచేశారు. ఈకార్యక్రమంలో డాక్టరు రాధాకాంత్, గొర్లి సూర్యనారాయణ , సిబ్బంది పాల్గొన్నారు.

విద్యాసేవ - ప్రకృతి సేవ లక్ష్యంగా ' వాసవీ క్లబ్ సేవలు

విశాలాంధ్ర - విజయనగరం టౌన్ : జాతీయ స్థాయిలో విద్యా సేవ - ప్రకృతి సేవ లక్ష్యంగా వాసవీ క్లబ్ ఇంటర్నేషనల్ సేవలు చేస్తూ ముందుకు వెళ్లేందుకు ప్రణాళికలు సిద్ధం చేసినట్లు వాసవీ క్లబ్ రీజియన్ సెక్రెటరీ గుంపిన నారాయణరావు అన్నారు. స్థానిక పూల్ బాగ్ శ్రీ సరస్వతి శిశుమందిర్ విద్యార్థులకు నోట్ బుక్స్, పెన్నులు, బిస్కెట్లు పంపిణీ చేశారు. ప్రకృతి సేవ లో భాగంగా మొక్కలు నాటారు. ఈ సందర్భంగా వాసవీ క్లబ్ అధ్యక్షుడు కందుల సంతోష్ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి భాద్యత అని, ప్లాస్టిక్ రహితంగా, నూలు సంచులు,కాగితంతో చేసిన వస్తు వులను వినియోగించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సంఘం కార్యదర్శి సముద్రాల నాగరాజు, కోశాధికారి ఏ.వి. ఎస్.కుమార్, డిమ్స్ రాజు, మాచర్ల చంద్రశేఖర్ గుప్త, మండవిల్లి వెంకటరాజు, బోడా నానాజీ, సత్యన్నారాయణ పాల్గొన్నారు.

ఓటర్ల తొలగింపును తనిఖీచేసిన ఆర్డీఓ హేమలత

విశాలాంధ్ర - పార్వతీపురం : ఓటరు జాబితా నుండి తొలగించిన ఓటర్ల వివరాలను పార్వతీపురం నియోజకవర్గ ఓటరు నమోదు అధికారి, రెవిన్యూ డివిజనల్ అధికారి కె.హేమలత బుధవారం తనిఖీ చేశారు. మండలంలోని పెదబొండపల్లి, కవిటిభద్ర గ్రామాల్లో పోలింగు కేంద్రాలు 74, 92లను తనిఖీ చేశారు. గ్రామస్తుల సమక్షంలో తొలగించిన ఓటర్లజాబితాని చదివి వినిపించారు. వారివివరాలపై ఆరా తీసారు. దీర్ఘకాలికంగా గ్రామంలో లేకపోవడం లేదా మరణించినట్లు గ్రామస్తులు తెలిపారు. రెండుశాతంకంటే ఎక్కువ తొలగింపులు ఉంటే నిశితంగా పరిశీలించాలని సహాయ ఓటరు నమోదు అధికారి, బూత్ స్థాయి అధికారులను ఆదేశించారు. ఇంటింటి సర్వే పక్కాగా ఉండాలని, ఓటరు జాబితాలో ఎటువంటి తప్పులు ఉండరాదని స్పష్టంచేశారు. ఇంటింటి సర్వేలో భాగంగా సంబంధిత ఓటరు దరఖాస్తులు తీసుకువెళ్లాలని ఆమెఆదేశించారు. ఇంటింటి సర్వేలో డూప్లికేట్ ఎంట్రీలు, చనిపోయిన ఓటర్లు, శాశ్వతంగా వలస వెళ్ళిన ఓటర్ల వివరాలు పరిశీలన చేయాలని, ఓటర్ల జాబితాలో సవరణలు ఉంటే వాటిని గుర్తించాలని ఆమె పేర్కొన్నారు. చిరునామాను మార్చుకున్న ఓటర్ల వివరాలు, 10 కంటే ఎక్కువ ఓటర్లు ఉన్న ఇళ్ల డోర్ నంబర్లు చిరునామా తనిఖీ చేయాలని చెప్పారు. ఇంటి నెంబర్లకు సంబంధించిన ఎంట్రీల సవరణ కోసం ఫారం-8 సేకరించాలని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో బి.ఎల్.ఓలు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

జిల్లా స్థాయి యోగా పోటీలు

విశాలాంధ్ర - పార్వతీపురం టౌన్ : యోగాసన స్పోర్ట్స్ అసోసియేషన్, పార్వతీపురం మన్యం జిల్లా ఆధ్వర్యంలో ఆదివారం ఉదయం 08-00 గంటలకు పార్వతీపురం, రాయగడ రోడ్‌లో గల శ్రీ సూర్యపీఠం లో జిల్లాస్థాయి యోగా పోటీలు నిర్వహిస్తున్నట్లు అసోసియేషన్ కార్యదర్శి మోహన్ గంతాయత్ తెలిపారు. ఈ పోటీల్లో సబ్ జూనియర్ 9 నుంచి 14 ఏళ్ళు, జూనియర్ 14 నుంచి 18 ఏళ్లు, సీనియర్ 18 నుంచి 28 ఏళ్ల బాల బాలికలు అర్హులు. ట్రెడిషనల్, ఆర్టిస్టిక్ సింగిల్, ఆర్టిస్టిక్ పెయిర్ మరియు రిథమిక్ పెయిర్ విభాగాల్లో నిర్వహిస్తామన్నారు. జిల్లా స్థాయి విజేతలు రాష్ట్రస్థాయి పోటీలకు అర్హత సాధిస్తారు. అక్కడ ప్రతిభ కనబరిచిన వారు నేషనల్ లెవెల్ లో ఖేలో ఇండియాకి అర్హత సాధిస్తారు. ఆసక్తి గల బాల బాలికలు ఆగస్టు 3 తేదీ లోపు ఫోన్ నంబర్ 9985349980కి సంప్రదించి రిజిస్ట్రేషన్ చేయించుకోవాలన్నారు.

గురుకుల ఆశ్రమ పాఠశాల తనిఖీ

విశాలాంధ్ర - పాచిపెంట : మండలంలోని పీ.కోనవలస గురుకుల ఆశ్రమ పాఠశాలను పాచిపెంట ఎంపీపీ బి.ప్రమీల సందర్శించడం జరిగింది. ముందుగా రికార్డులు పరిశీలించి అనంతరం క్లాస్ రూమ్ లోకి వెళ్లి విద్యార్థులతో మాట్లాడటం జరిగింది. పాఠశాలలో విద్యార్థులకు కల్పిస్తున్న సౌకర్యాలు గురించి నేరుగా విద్యార్థులను అడిగి తెలుసు ఉన్నారు. జగనన్న విద్యా కానుక ప్రభుత్వం అందించే కిట్లు లో చాలామందికి షూస్ అందలేదని వారు తెలియజేశారు. అదేవిధంగా జ్వరాలతో బాధపడుతున్న పలువురు విద్యార్థుల పరామర్శించి వారియొక్క ఆరోగ్య పరిస్థితి గురించి అడిగి తెలుసుకున్నారు విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని, పాఠశాల ప్రిన్సిపాల్ ను మరియు ఏఎన్ఎం ను ఆదేశించడం జరిగింది. అదేవిధంగా భోజన పథకాన్ని పరిశీలించి, మెనూ ప్రకారం విద్యార్థులకు రుచికరమైన భోజనాన్ని వండి పెట్టాలని సిబ్బంది కి సూచించడం జరిగింది. డైనింగ్ హాల్ పూర్తిగా శిథిల వ్యవస్థకు చేరడంతో విద్యార్థుల బిక్కుబిక్కుమంటూ భోజనం చేస్తే పరిస్థితి ఏర్పడిందని ప్రిన్సిపల్ తెలియజేయడం జరిగింది.. ఈ సమస్య గౌరవ డిప్యూటీ సీఎం పీడిక రాజన్నదొర, ఐటీడీఏ పిఓ దృష్టికి తీసుకు వెళ్లి నూతనంగా డైనింగ్ హాల్ నిర్మాణం చేపట్టేలా చర్యలు చేపడతానని ప్రిన్సిపాల్ కు తెలియజేయడం జరిగింది. ఆమెతోపాటు వైసీపీ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి పాచిపెంట వీరంనాయుడు, పాల్గొవడం జరిగింది.

వ్యాధులు ప్రబలకుండా పటిష్టమైన జాగ్రత్తలు తీసుకోవాలి

డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి

విశాలాంధ్ర - విజయనగరం టౌన్ : వర్షాకాలంలో కాలానుగుణ వ్యాధులు ప్రబలకుండా పటిష్టమైన జాగ్రత్తలు తీసుకోవాలని ప్రజారోగ్య అధికారులకు, వైద్య సిబ్బందికి, సచివాలయ కార్యదర్శులకు డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి ఆదేశించారు. వ్యాధుల నియంత్రణకు చేపడుతున్న చర్యలు గూర్చి అడిగి తెలుసు కున్నారు. ఈ మేరకు నగరపాలక సంస్థ కార్యాలయంలో ప్రజారోగ్య విభాగం అధికారులు, సిబ్బందితో సమీక్ష సమావేశం చేపట్టారు. వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ప్రజారోగ్యాన్ని దృష్టిలో పెట్టుకుని తీసుకుంటున్న చర్యలు గూర్చి విభాగాల వారీగా వివరాలు రాబట్టారు. ఫీవర్ సర్వే ఏ విధంగా జరుగుతోంది, దోమల నియంత్రణకు తీసుకుంటున్న చర్యలేమిటి, రోజువారి చెత్త సేకరణ ఏ విధంగా జరుగుతుంది, వర్షాలు కురిసిన అనంతరం తీసుకుంటున్న పరిశుభ్రత చర్యలు గూర్చి పారిశుధ్య పర్యవేక్షకులకు అడిగి తెలుసుకున్నారు. సంబంధిత సిబ్బంది తాము చేపడుతున్న చర్యలు గూర్చి సవివరంగా వెల్లడించారు. అనంతరం డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్ర స్వామి సమావేశాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో కృషి చేసిన నాడే ప్రజారోగ్యం మెరుగుపడుతుందన్న అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. కాలానుగుణ వ్యాధుల నియంత్రణతో పాటు వాటిపై ప్రజలకు విస్తృత అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. వేసవి కాలంలో అనేక ఇళ్లలో వ్యర్థాలు ఉన్నప్పటికీ అంత ఇబ్బంది ఉండదని, కానీ వర్షాకాలంలో ఆయా వ్యర్థాలలో దోమలు వృద్ధి చెందే అవకాశం ఉంటుందన్న విషయాన్ని ప్రజలకు విశదపరచాలని అన్నారు. నీరు నిల్వ లేకుండా వృధా సామాన్లను ఎప్పటి కప్పుడు తొలగించి వేసుకునే విధంగా ఎప్పటికప్పుడు చైతన్య పరచాలన్నారు. వర్షాకాలంలో అందరి సమిష్టి కృషి అవసరమన్న అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. ప్రజారోగ్యాన్ని దృష్టిలో పెట్టుకొని నగర దీపికలు కూడా వ్యాధుల నియంత్రణలోనూ, ప్రజలకు అవగాహన కల్పించడం లోనూ భాగస్వామ్యులు కావాలని చెప్పారు. గతం కన్నా నగరంలో వరదనీటి ఇబ్బందులు కొంత మేర తగ్గిందని అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. గతంలో తేలికపాటి వర్షానికి కూడా పిడబ్ల్యూడి మార్కెట్ మునిగిపోయే పరిస్థితి ఉండేదని, దీనివల్ల వ్యాపారులు ఎంతో నష్టం చవిచూసే వారని అన్నారు. పరిస్థితిని దృష్టిలో పెట్టుకొని 2 ఏళ్ల క్రితం ఆయా ప్రాంతంలో కల్వర్టులు, కాలువల నిర్మాణానికి చర్యలు చేపట్టామన్నారు. దీంతో ప్రస్తుతం భారీ వర్షానికి కూడా మార్కెట్లో ఇబ్బంది లేకుండా ఉన్నట్లు చెప్పారు. దోమల వృద్ధిని నిరోధించాల్సిన అవసరం ఉందన్నారు. ఇందుకోసం ఆయిల్ బాల్స్ ను కుంటలలో, చెరువు లలో విరివిగా వేసేందుకు అధికారులు కృషి చేస్తున్నారన్నారు. వ్యాధులు పట్ల మరింత అవగాహన కల్పించే దిశగా గతంలో పాఠశాల స్థాయిలో విద్యా కమిటీ ఆధ్వర్యంలో వైద్య శిబిరాలను నిర్వహించడం జరిగింద న్నారు. అలాగే ప్రస్తుతం ప్రజా అవగాహన పెంచేందుకు విరివిగా వైద్య శిబిరాలు నిర్వహిస్తే మంచిదన్న అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. గతంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు ఐదు ఉండగా ప్రస్తుతం మరో ఏడు ఆసు పత్రులను ప్రభుత్వం సమకూర్చిందన్నారు. అలాగే ప్రభుత్వ వైద్య కళాశాల కూడా ఏర్పాటయిందన్నారు. ప్రజా రోగ్యాన్ని కాపాడుతారన్న నమ్మకంతోనే అవసరమైన సిబ్బందిని ప్రభుత్వం నిర్మించిందని భావిస్తు న్నానన్నారు. ఆ మేరకు సిబ్బంది పని తీరును మెరుగు పరుచుకోవాలని చెప్పారు. ఈ సమావేశంలో మేయరు విజయలక్ష్మి, డిప్యూటీ మేయర్ కోలగట్ల శ్రావణి, నగర పాలక సంస్థ కమిషనర్ ఆర్ శ్రీరాముల నాయుడు, ప్రజారోగ్య అధికారి డా.కొండపల్లి సాంబమూర్తి, పారిశుధ్య పర్యవేక్షకులు, ఏఎన్ఎంలు, సచివాలయ కార్యదర్శులు పాల్గొన్నారు.

దివ్యాంగులకు గొడుగులు వితరణ

విశాలాంధ్ర(తెర్లాం):బాడంగి : బుధవారం బాడంగి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుతున్న 25 మంది దివ్యాంగ విద్యార్థులకు, 10 మంది అమ్మ, నాన్న లేని అనాధ విద్యార్థులకు సాలూరు మండలం బాగు వలస గ్రామానికి చెందిన ఎల్ఐసి ఏజెంట్ బొంగు స్వామినాయుడు బాడంగి పాఠశాలలో దివ్యాంగులకు అందుతున్న సేవలను సామాజిక మద్యమాలు ద్వారా తెలుసుకొని తన వంతు సాయంగా 5వేల విలువగల గొడుగులను హెచ్.ఎం దత్తి సత్యనారాయణ, ప్రత్యేక ఉపాధ్యాయులు కొల్లి ఈశ్వరరావు ద్వారా అందజేశారు. ఈ సందర్భంగా హెచ్ఎం మాట్లాడుతూ దివ్యాంగుల కోసం ఎంతో మంది దాతలు ముందుకు వస్తున్నారని వితరణ చేసిన స్వామినాయుడుకి, ఎంతో మంది దాతలు దివ్యాంగులకు వితరణ చేయటానికి కారణమైన ప్రత్యేక ఉపాధ్యాయుడు కొల్లి ఈశ్వరరావుకు ధన్యవాదములు తెలిపారు. అంతే కాకుండా ఈ పాఠశాలలో చదివిన పూర్వ విద్యార్థులు కూడా పాఠశాల అభివృద్ధికి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఐ.ఎస్వి ప్రసాద్, సబ్బాన. సత్యనారాయణ, యు.రామారావు దివ్యాంగ విద్యార్థులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

వాసవీక్లబ్ ఆధ్వర్యంలో విద్యా సేవ, పకృతి సేవ

వాసవి క్లబ్ మెగా అధ్యక్షులు హెచ్.నానాజీ

విశాలాంధ్ర - శృంగవరపుకోట : వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ అధ్యక్షులు పాలకుర్తి గాయత్రి ఆదేశాల మేరకు సమాజానికి పకృతి సేవ, విద్యా సేవ అందించాలన్న ఆదేశాల మేరకు వాసవి క్లబ్ మెగా ఎస్.కోట వారు మండలంలోని కాపుసోంపురం ప్రాథ మిక ఉన్నత పాఠశాలలో బుధవారం విద్య, ప్రకృతి సేవా కార్యక్రమం చేపట్టారు. పకృతి సేవలో భాగంగా ఔషధ గుణాలు, అధిక ప్రాణ వాయువును ఉత్పత్తి చేసే పలు రకాల మొక్కలను పాఠశాల ఆవరణలో నాటారు. ఈ సందర్భంగా వాసవి క్లబ్ మెగా అధ్యక్షులు నానాజీ మాట్లాడుతూ పకృతిని పెంపొందించడానికి ప్రతి పౌరుడు కూడా ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఎందుకంటే మానవుడు స్వేచ్ఛగా ఆరోగ్యకరమైనటు వంటి జీవితాన్ని సాగించడానికి పకృతి ఎంతగానో దోహద పడుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కొండలరావు మాట్లాడుతూ వాసవి క్లబ్ సేవా విధానాలు గొప్పవని సమాజ శ్రేయసకు వాసవి క్లబ్ దోహదపడుతుందని కొనియాడారు. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ రీజనల్ చైర్మన్ వంకదార సుశీల, వాసవి క్లబ్ జోన్ చైర్మన్ బాలనాగు శ్రీనివాస్, ప్రధానోపాధ్యాయులు నారాయణరావు, ఉపాధ్యాయులు కొండలరావు, దేవి, వార్డు సభ్యులు నాయుడు, వాసవి క్లబ్ సభ్యులు శ్రీను, శీనయ్య, సుధీర్, సెక్రటరీ ఆదిమూలం రాము, కోసాధికారి కెవిఎస్ఎన్ మూర్తి, విద్యార్థులు పాల్గొన్నారు.

ఐఆర్‌సిటిసి ప్రత్యేక టూర్ ప్యాకేజీలు

విశాలాంధ్ర - విజయనగరం టౌన్ : ఈ ఏడాది దసరా సీజన్ కి సంబంధించి ఐ ఆర్ సిటిసి సరికొత్త ఎయిర్ టూర్ ప్యాకేజీలను అందుబాటులోకి తీసుకు వచ్చిందని ఐ ఆర్ సి టి సి జాయింట్ జనరల్ మేనేజర్. క్రాంతి సావర్కర్ తెలిపారు దీనికి సంబంధించిన కరపత్రాలను బుధవారం స్థానిక రైల్వే స్టేషన్ లో విడుదల చేశారు ఈ సందర్భంగా క్రాంతి సావర్కర్ మాట్లాడుతూ ప్యాకేజీ వివరాలతో పాటుగా కల్పిస్తున్న సదుపాయాలను వెల్లడించారు. ట్రైన్ ప్యాకేజీలతో పాటు సామాన్యులకు అందుబాటులో ఉండే విధంగా ఈ ప్యాకేజీని రూపొందించినట్లు చెప్పారు. ఈస్ట్ ఇండియా, వెస్ట్ ఇండియా, సౌత్ ఇండియా, నార్త్ ఇండియా ఇలా దేశం నలు మూలలలో ఉన్న ఆధ్యాత్మిక, పర్యాటక ప్రాంతాలకు ఫ్లైట్ లో వేల్లెవిధంగా ఈ అవకాశాన్ని కల్పిస్తున్నట్లు చెప్పారు. రిజర్వేషన్ చేసుకోదలచిన వారు విశాఖ రైల్వే స్టేషన్, అదేవిధంగా ఐఆర్‌సిటిసి వెబ్ సైట్‌లో కూడా చేసు కోవచ్చని మరో ప్రతినిధి సంఘమిత్ర తెలిపారు. ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్టేషన్ మేనేజర్ మురళీకృష్ణ తదితరులు పాల్గొన్నారు

ఆకట్టుకున్న ఇంద్రధనస్సు చిత్రం

విశాలాంధ్ర - సీతానగరం : మండలంలోని బుదవారం ఉదయం ఒక్కసారి వర్షం కురిసిన విడిచిన తరువాత ఆకాశంపై ఏర్పడ్డ ఇంద్రధనుస్సు చిత్రం పంటపొలాల్లో, ఇళ్లపై, వూరిలో ఉండే వారంతా చూసి చాలా చాలా ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఎన్నో రోజుల తరువాత ఇటువంటి చిత్రాన్ని చూశామని పలువురు తెలిపారు. చాలా మంది దీన్ని తమ సెల్ ఫోన్లలో బందించి స్టేటస్ లోపెట్టారు.

ఉన్నత పాఠశాల విద్యార్థులకు నోట్ పుస్తకాలను అందజేసిన వాసవి క్లబ్

విశాలాంధ్ర - సీతానగరం : స్థానిక ఉన్నత పాఠశాలలో చదువుతున్న 100 మంది విద్యార్థులకు సీతానగరం వాసవి క్లబ్ ద్వారా నోట్ పుస్తకాలు,పెన్నులు, బిస్కెట్ ప్యాకెట్లను సరస్వతి పథకం ద్వారా బుదవారం అంద జేయడం జరిగిందని వాసవీ క్లబ్ రీజనల్ చైర్ పర్సన్ మమ్ముల విశ్వేశ్వరరావు , జోన్ ఛైర్మన్ ఆరిశెట్టి సత్యనారాయణలు తెలిపారు. వాసవీ క్లబ్ ద్వారా పలు సేవా కార్యక్రమాలు చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉన్నత పాఠశాల హెచ్ ఎం ఇల్లా ప్రసన్న లక్ష్మి,వాసవి క్లబ్ ప్రెసిడెంట్ ఆరిశెట్టి గోవిందరాజు ,సెక్రెటరీ కూర్మదాసు లక్ష్మణరావు, కూర్మదాసు శ్రీనివాసరావు తదితరులతో పాటు పాటశాల ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు. వాసవీ క్లబ్ సేవలను ఉపాధ్యాయ సిబ్బంది కొనియాడారు.

విద్యార్థుల ద్రోహి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి

- విశాఖ పార్లమెంట్ టిఎన్ఎస్ఎఫ్ అధ్యక్షులు ఎస్.రతన్ కాంత్
- ఎస్.కోటలో టీఎన్ఎస్ఎఫ్ నిరసన ర్యాలీ

విశాలాంధ్ర - శృంగవరపుకోట : విద్యార్థుల ద్రోహి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అని తెలుగుదేశం విశాఖ పార్లమెంట్ టీఎన్ఎస్ఎఫ్ అధ్యక్షులు ఎస్.రతన్ కాంత్ విమర్శించారు. టిఎన్ఎస్ఎఫ్, తెలుగుయువత టిఎన్ఎస్ఎఫ్ శృంగవరపుకోట నియోజకవర్గం అధ్య క్షులు డెక్కఈశ్వరరావు నియోజకవర్గం తెలుగు యువత అధ్యక్షుడు వాకాడ బాలు ఈశ్వర్ అధ్యక్షతన నిరసన ర్యాలీని బుధవారం నిర్వహించారు. తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్, టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు ఎంవి ప్రణవ్ గోపాల్ ఆదేశాల మేరకు అమ్మ ఒడి, విద్యా దీవెన, వసతి దీవెన బకాయిలను వెంటనే విడుదల చేయాలని విద్యార్థులతో కలిసి దుర్గాదేవి గుడి జంక్షన్ నుండి ఆర్టీసీ కాంప్లెక్స్ వరకు మెయిన్ రోడ్డులో నిరసన ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా పార్లమెంట్ అధ్యక్షులు ఎస్ రతన్ కాంత్ మాట్లాడుతూ.. చంద్రన్న ప్రభుత్వం 16 లక్షల మంది విద్యార్థులకు ఫీజ్ రీయంబర్స్మెంట్ ఇవ్వగా జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం దానిని 10.97 లక్షల మంది విద్యార్థులకు కుదించడం దుర్మార్గం అని ఆరోపించారు. విద్యా దీవెనను విద్యార్థుల దగాగా మార్చారు. 5 లక్షల విద్యార్థుల భవిష్యత్తును కోత కోసిన ఈ పథకానికి సుమారు రూ.5 కోట్ల ప్రకటనలతో ప్రజాధనం వృధా చేస్తున్నారన్నారు. వైసీపీ ప్రభుత్వం ఇచ్చేది గోరంత ప్రచారం కొండంత అని మండిపడ్డారు. నాణ్యమైన విద్యలో నీతి ఆయోగ్ ప్రకటించిన ర్యాంకుల ప్రకారం చంద్రబాబు నాయుడు హయాంలో 3వ స్థానంలో ఉన్న రాష్ట్రం జగన్ మోహన్ రెడ్డి హయాంలో 19వ స్థానానికి దిగజారిందని గుర్తు చేశారు. ఎయిడెడ్ కళాశాలల్లో చదివే పీజీ విద్యార్థులకు 2020-21 విద్యా సంవత్సరం నుంచి జగనన్న విద్యాదీవెన నిలిపివేస్తూ జీవో నెం. 77ను విడుదల చేశారన్నారు. దీనితో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ, అగ్రవర్ణ పేద విద్యార్థులకు ఈ పథకం నిలిపివేతతో వారి ఉన్నత విద్యార్థులకు టీడీపీ ప్రభుత్వం కన్నా వైసీపీ ప్రభుత్వం ఎక్కువ ఖర్చు చేయలేదన్నారు. పైగా ఖర్చు చేసిన దానిలో కూడా నాడు నేడు పేరుతో విచ్చల విడిగా వైసీపీ నేతలు అవినీతికి పాల్పడ్డారని విమర్శించారు. ఇక పేద విద్యార్థులకు విదేశీ విద్యానిధి పథకం రద్దు చేశారు. దీని వల్ల ఒకొక్క విద్యార్థి రూ.10 లక్షలు కోల్పోయారని ప్రభుత్వాన్ని ఆవేదన వ్యక్తంచేశారు. నిరుద్యో గులకు ఉద్యోగ అవకాశాలు ప్రయత్నం కోసం నిరుద్యోగ భృతి ఎంతో ఉపయోగపడేది. జగన్ అధికారంలోకి రాగానే నిరుద్యోగ భృతిని రద్దు చేయడం వల్ల సుమారు 6 లక్షల మంది నిరుద్యోగులు భృతిని కోల్పోయారని ప్రభుత్వ పాలనను దుయ్యబట్టారు. అర్హులైన విద్యార్థులందరికీ ఫీజు రియెంబర్స్మెంట్ను విడుదల చేయకపోతే రాష్ట్రవ్యాప్తంగా టిఎన్ఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ఉద్యమాలను ఉధృతం చేస్తామని ఆయన హెచ్చరించారు. అలానే తెలుగుదేశం హయాంలో రెండు డిఎస్సీలు నిర్వహించి 16,829 మంది నిరుద్యోగులకు టీచర్ ఉద్యోగాలిచ్చారని, ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ప్రతి ఏటా డిఎస్సీ నిర్వహిస్తామని ఎన్నికలలో హామీ ఇచ్చి డిఎస్సీ నిర్వహించలేదని, ఒక్క టీచర్ పోస్టు కూడా ఇవ్వలేదని విమర్శించారు. ఇప్పటికైనా ప్రభుత్వం అర్హులైన అందరికీ విద్యా దీవెన అందజేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్య క్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు జీఎస్ నాయుడు, ఎస్. కోట నియోజ వర్గ అధ్యక్షుడు డెక్క ఈశ్వరరావు, నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షులు వాకాడ బాలేశ్వర్, టిఎన్ఎస్ఎఫ్ ఉపాధ్యక్షులు గుమ్మడి గణేష్, గౌరిపుట్టి సంజీవ నాయుడు, కాకినాడ సాయి కుమార్, టీఎన్ఎస్ఎఫ్ జనరల్ సెక్రెటరీ భూనిరెడ్డి మోహన్ రాజు, తెలుగు యువత జనరల్ సెక్రెటరీ కర్రెడ్ల సత్యనారాయణ, ఐటిడిపి స్టేట్ సెక్రెటరీ చెక్క కిరణ్ కుమార్, ఐటీడీపీ నియోజకవర్గ అధ్యక్షుడు అనకాపల్లి చెల్లయ్య, గాజువాక నియోజవర్గ అధ్యక్షులు బొండా రవికుమార్, టిఎన్ఎస్ఎఫ్ విశాఖ పార్లమెంట్ ఉపాధ్యక్షుడు అవినాష్, సంతోష్, మని, ఎల్ కోట అధ్యక్షులు కొండలరావు, ఎల్ కోట తెలుగు యువత అధ్యక్షులు రాజేష్ ,దినేష్, వర్మ, కిరణ్, నరేష్, తెలుగుదేశం పార్టీ విశాఖ పార్లమెంట్ ఆర్గనైజ్ సెక్రెటరీ కాపుగంటి వాసు,నాయకులు ఇందుకూరి శ్రీను రాజు, పెదగడ రాజు, శిలపరశెట్టి శేఖర్ పాల్గొన్నారు.